పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 181 | బుధవారం 15-4-2026 | పేజీలు 12 | వేల 5/-

## డీలిమిటేషన్‌పై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలి



### ◆ సీఎం రేవంత్ రెడ్డి ◆ మహిళల రిజర్వేషన్ బిల్లుకు పూర్తి మద్దతు..

**హైదరాబాద్, ఏప్రిల్ 14 మీడియా టుడే**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా జాతీయ స్థాయిలో విస్తృత చర్చలు జరపాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాల ద్వారానే నిర్ణయం తీసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుపై ప్రభావం చూపే అంశం కావడంతో బాధ్యతా యుతంగా ఈ లేఖ రాసినట్లు తెలిపారు. ప్రస్తుతం మహిళా రిజర్వేషన్, పునర్విభజన, లోక్‌సభ సీట్ల పెంపు అనే మూడు వేర్వేరు అంశాలను ఒకదానితో ఒకటి ముడిపెట్టి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని, అవి పూర్తిగా వేర్వేరు విషయాలని స్పష్టం చేశారు. మహిళల రిజర్వేషన్ బిల్లుకు భారత జాతీయ కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లలోనే 33 శాతం మహిళల రిజర్వేషన్‌ను యథాతథంగా వెంటనే అమలు చేయాలని సూచించారు. ఆయా రాష్ట్రాల అసెంబ్లీల్లో కూడా అమలు చేయాలని కోరారు. మహిళల రాజకీయ సాధికారత కేవలం చట్టపరమైన మార్పుకాదని, అది ప్రజాస్వామ్యానికి ఒక నైతిక అవసరమని పేర్కొన్నారు. పునర్విభజనకు సంబంధించి గతంలో కూడా సీట్ల సంఖ్య పెంచకుండా కేవలం నియోజక వర్గాల సరిహద్దులను మారుస్తూ డీలిమిటేషన్ నిర్వహించారని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా దేశవ్యాప్తంగా అలాంటి ప్రక్రియను చేపట్టవచ్చని తెలిపారు. లోక్‌సభ సీట్లను 850కు పెంచే ప్రతిపాదన అసలైన వివాదాస్పద అంశమని పేర్కొన్నారు. ప్రస్తుత సీట్లను పెంచి వాటిని కేటాయించే ఆలోచనపై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల రిజర్వేషన్‌కు పూర్తి మద్దతు ఇవ్వటంతో పాటు, సీట్ల సంఖ్య పెంపు లేకుండా డీలిమిటేషన్‌కు తాము పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం లోక్‌సభ సీట్ల పెంపు ప్రతిపాదనను అనేక రాష్ట్రాలు, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ రకంగా అమలు చేస్తే దేశంలో తలెత్తబోయే పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేశారు.

1970 నుంచి దేశం జనాభా నియంత్రణ విధానంపై దృష్టి పెట్టినప్పటికీ, రాష్ట్రాల వారీగా జనాభా నియంత్రణ అమలు జరిగిన తీరు భిన్నంగా ఉందని అన్నారు. జనాభాలో తేడాలతో జాతీయ ఐక్యతపై ప్రభావం పడే ప్రమాదాన్ని గుర్తించి, ఇందిరా గాంధీ, అటల్ బిహారి వాజ్‌పేయి వంటి నాయకులు ఈ అంశాన్ని ఒక్కోసారి 25 సంవత్సరాల పాటు వాయిదా వేసినట్లు తెలిపారు. ఆర్థిక సహకారం, సామాజిక, మానవ అభివృద్ధి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఈ పద్ధతిలో సీట్ల పెంపు చేస్తే దేశ ఫెడరల్ సమతుల్యత దెబ్బతింటుందని చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు అన్ని ప్రాంతాల సమాన ప్రాతినిధ్యం దేశానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు.

## బిహార్ నూతన సీఎంగా సమ్రాట్ చౌధరీ



**పాట్నా, ఏప్రిల్ 14 :మీడియా టుడే**
బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ కాసేపటి క్రితమే రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. కాగా, ఏప్రిల్ 15వ తేదీన బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## యుద్ధం వేళ ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్షుడి ఫోన్..



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 :మీడియా టుడే**
పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్–అమెరికా ద్వైపాక్షిక సహకారం, హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం గురించి వీరి మధ్య చర్చ జరిగింది. ఈ విషయాన్ని ప్రధాని మోదీ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమైన తర్వాత ప్రధాని మోదీతో ట్రంప్ మాట్లాడడం ప్రాధాన్యం సంతరించుకుంది 'మిత్రుడు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన పురోగతిని సమీక్షించుకున్నాం. అన్ని రంగాలలో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలోని పరిస్థితి గురించి కూడా చర్చించాం. హోర్ముజ్ జలసంధిని తెరవడం, సురక్షితంగా ఉంచడం గురించి మాట్లాడుకున్నాం' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ పేలుడు 10 మంది మృతి

**ఛత్తీస్‌గఢ్, ఏప్రిల్ 14 :మీడియా టుడే**
ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలడంతో 10 మంది కార్మికులు మృతి చెందగా, సుమారు 40 మంది గాయపడ్డారు. ఈ ఘటన బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు



కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## మహిళా రిజర్వేషన్‌తో కొత్త యుగం ప్రారంభం

### ప్రధాని మోదీ



**ఢిల్లీ, ఏప్రిల్ 14 మీడియా టుడే**
భారత నారీ శక్తికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ లేఖ రాశారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ల కలను సాకారం చేశామని ప్రకటించారు. శాసనసభలు, పార్లమెంటులో మహిళల భాగస్వామ్యం దేశ భవిష్యత్తును మారుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నారీ శక్తి వందన్ అధినియం బిల్లు చట్టం మాత్రమే కాదని, దేశ నిర్మాణంలో మహిళలకు లభించిన గౌరవమని వెల్లడించారు. మహిళల అభివృద్ధి నుంచి 'మహిళల నేతృత్వంలోని అభివృద్ధి' దిశగా భారత్ అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. దేశం 'వికసిత్ భారత్'గా మారడంలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. ఈ చారిత్రక మార్పును స్వాగతిస్తున్న భారత నారీ శక్తికి ప్రధాని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మహిళా బిల్లు చట్టం అమలు చేసేందుకు తమ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## కేటీఆర్.. నీ చెల్లి అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పు : మహేశ్ గౌడ్



**ఖమ్మం, ఏప్రిల్ 14 మీడియా టుడే**
బీఆర్ఎస్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు.

**కాంగ్రెస్‌ది ప్రధాన పాత్ర..**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం ఈరోజు(మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఎండల్లో బయటకు రావొద్దు..

### ప్రజలకు మంత్రి సీతక్క సూచనలు



**హైదరాబాద్, ఏప్రిల్ 14 మీడియా టుడే**
ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా వంటివి తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## జాతీయ రహదారులపై కొత్త ఫీజు విధానం

**ఢిల్లీ, ఏప్రిల్ 14 మీడియా టుడే**
జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు విధించే జరిమానాలను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సవరించింది. జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు భారీ జరిమానా విధించబోతున్నట్టు తెలిపింది. ఈ నిబంధనలు ఏప్రిల్ 15వ తేదీ నుంచి అమల్లోకి రాబోతున్నాయి వాహనానికి అనుమతించిన బరువు కంటే అదనంగా ఉన్న భారాన్ని బట్టి జరిమానా వసూలు చేస్తారు. అనుమతించిన దాని కంటే పది శాతం ఓవర్‌లోడ్ ఉంటే జరిమానా ఉండదు. 10 నుంచి 40 శాతం వరకు ఓవర్‌లోడ్ ఉంటే సాధారణ టోల్ రుసుము కంటే రెండు రెట్లు అధికంగా వసూలు చేస్తారు. 40 శాతం కంటే ఎక్కువ ఓవర్‌లోడ్‌తో వెళితే నాలుగు రెట్లు అదనంగా టోల్ రుసుము విధిస్తారు ఓవర్‌లోడ్‌కు విధించే జరిమానాను ఫాస్టాగ్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది ఓవర్ లోడ్ ఎంత ఉందో లెక్కేసే యంత్రాలు టోల్‌ప్లాజా వద్ద ఉంటాయి. ఒకవేళ టోల్‌ప్లాజా వద్ద బరువు కొలిచే ఏర్పాటు లేకపోతే ఎలాంటి జరిమానా చెల్లించాల్సిన అవసరం ఉండదు.

## ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయి: భట్టి విక్రమార్క

**ఖమ్మం ఏప్రిల్ 14 మీడియా టుడే**
దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం ఈరోజు (మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు.

# చెరువుమాదారం గ్రామంలో అంబేద్కర్.జయంతిని పురస్కరించుకోని మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు

## రక్తదానం చేసినసర్పంచ్ఎల్లయ్య



**నేలకొండపల్లి ఏప్రిల్ 14 మీడియా టుడే**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పరిష్కరించుకొని.నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామంలో మంగళవారం. తోడు వెల్ఫేర్ సొసైటీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి ఊటుకూరి రమేష్ ఆధ్వర్యంలో.మెగా రక్తదాన శిబిరంలో నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అమర గాని ఎల్లయ్య , పంచాయతీ కార్యదర్శి భాషా తో పాటు పలువురు పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లయ్య మాట్లాడుతూ. రక్తదానం చేయడమే కాకుండా. రక్తదానం చేసే విధంగా మిగతా వారిని కూడా ప్రోత్సహించాలని ఆయన చెప్పారు. ఆపదలో ఉన్నవారికి రక్తం ఎంతో అవసరమని ఎంతడబ్బు ఉన్నా ప్రాణాలను కాపాడే పరిస్థితి ఉండదని ఎల్లయ్య చెప్పారు. అందుకే అవసరమైన వారికి రక్తం ఇచ్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈరోజు మా చెరువు మాదారం గ్రామంలో తోడు వెల్ఫేర్ సొసైటీ వారు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమ ని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉన్నవారు ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చని వారు రక్తం ఇవ్వటం వలన వారికి ఆరోగ్యం మంచిగా ఉంటుందని ఎల్లయ్య చెప్పారు. తోడు వెల్ఫేర్ సొసైటీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ఊటుకూరురమేష్. రక్తదానం చేసిన వారందరినీ అభినందించారు.

# గొప్ప అభ్యుదయ వాది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

## అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్

**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 14 :**

భారతదేశ చరిత్రలో అజరామరమైన నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అమీన్ పూర్ గ్రామ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ అనే విలువల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి అపారము అని కొనియాడారు. అంబేద్కర్ గారి ఆలోచనలు ఈ రోజుకీ ప్రతి ఒక్కరికి ప్రేరణ అని. . సమానత్వం కోసం, మానవ హక్కుల కోసం ఆయన చూపిన దారి మనందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, సీనియర్ నాయకులు



ఉపేందర్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, కృష్ణ, సునీత రాజేష్, యాదగిరి, దాసు యాదవ్, జ్ఞానేశ్వర్, రుశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో

# పాల్గొన్న అమీన్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్



**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 14 :**

పటాన్ చెరు నియోజకవర్గ అమీన్ పూర్ మండలం బీరంగూడ డివిజన్ పరిధిలోగల కిష్టారెడ్డిపేట్ , పటేల్ గూడా గ్రామాల్లో బిజెపి అమీన్ పూర్ మండలం అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు మన రాజ్యాంగాన్ని చదవాలని , ఇవాళ హిందువులు భగవద్గీత చదివినట్టు, ఇతర మతాలవారు వారి వారి గ్రంథాలు చదివినట్టు, ఈ భారత దేశ పౌరుడైన ప్రతి ఒక్క వ్యక్తి ఏ రోజైతే రాజ్యాంగాన్ని చేతపట్టుకొని ఆ రాజ్యాంగంలో ఉన్నటువంటి హక్కుల గురించి అవగాహన కల్పించుకోగలుగుతాడో,ఆ రోజే స్వేచ్ఛగా జీవించగలుగుతారని తెలిపారు. దళిత బహుజన బిడ్డల చేతుల్లోకి రాజ్యాధికారం వచ్చిననాడే ఈ దేశం నిజమైన అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. అప్పుడే అంబేద్కర్ నిజమైన నివాళులు తెలియజేసినట్లు అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ఆలోచన చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలోనే పార్లమెంట్ లో 33% శాతం రిజర్వేషన్ బిల్లును కూడా ఆమోదం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న గ్రహీత గౌరవనీయులు పెద్దలు శ్రీ రుద్రారం శంకర్, మాజీ సర్పంచ్ ఏర్పుల కృష్ణ , మాజీ ఎంపీపీ ధర్ల సత్యనారాయణ, నాయకులు ఏర్పుల దర్శన్, టీ.మాణిక్యం. డి.వెంటేష్ , కంజర్ల నర్సింగరావు, కంజుల లక్ష్మణ్, కంజర్ల విష్ణు, జయ బాలరాజ్, జయ ప్రశాంత్, జయ శ్రీనివాస్, బిజెపి నాయకులు జి అంజిరెడ్డి, చీమల దారి శ్రీహరి, జిల్లా మహిళా నాయకురాలు అనూష, నిమ్మల శ్రీధర్ రెడ్డి, రాజ్ కుమార్ గౌడ్, సముద్రాల రాకేష్, రాజేందర్ గౌడ్, ముత్యాల వెంకటేష్, రంజిత్, ప్రసాద్, రాములు, ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తితో మతోన్మదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

**ఖమ్మం ఏప్రిల్ 14 (మీడియా టుడే)**




ఖమ్మం నగరం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నేత ఉస్మానియా అరుణ తార కామ్రేడ్ జార్జి రెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా ఈరోజు ఉదయం 6 గంటలకు పేవిలియన్ గ్రౌండ్ నుండి జడ్పీ సెంటర్ వరకు "మార్నింగ్ వాక్"లి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు కామ్రేడ్ జార్జిరెడ్డి లకు నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, ఐ.వి రమణారావు, కాకి భాస్కర్, తాళ్లూరి వేణు దేవిరెడ్డి విజయ్, చిర్ర రవి మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో కుల అణిచివేత కుల దురహంకార పీడనలు కుల మత ఉన్నోడు లేనోడు అనే తారతమ్యాలు లేని మనుషులంతా సమానమే అనే భావంతో ఆత్మ గౌరవ సమాజం కోసం పోరాడిన సామాజిక విప్లవ కారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని దోపిడి పీడన అసమానతలు లేని సమ సమాజం కోసం పోరాడిన విప్లవ స్వాప్నికుడు మతోన్మదానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడు అయిన కామ్రేడ్ జార్జిరెడ్డి అని అన్నారు.ఈ మహనీయుల స్ఫూర్తితో మతోన్మదానికి వ్యతిరేకంగా పోరాడుదామని అన్నారు. ఈ మార్నింగ్ వాక్ లో డాక్టర్ రాజశేఖర్, మేకల సుగుణరావు, జర్నలిస్ట్ కే.వి, పాషా, మస్తాన్, శివ, జిల్లా శంకర్, మందుల రవి, దాసరి శ్రీను, ప్రభాకరాచారి, తలారి శ్రీను, మల్లన్న, అంజన్న, గోవిందు, కోటి, తరుణ్, సందీప్, రమేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానము

**నడిగూడెం ,ఏప్రిల్ 14 (మీడియా టుడే)**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే టి జి ఎస్ డబ్ల్యు ఆర్ జె సి ఈ టి, 2026 ప్రవేశ పరీక్ష నిమిత్తం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గురుకుల విద్యాలయాల సంస్థ డి సి ఓ సిహెచ్. పద్మ తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ద్వారా ప్రతిభా కేంద్రాలు(సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సి ఓ ఈ) రెగ్యులర్ జూనియర్ కాలేజీలు, సైనిక్ కాలేజీలు, ఒకేషనల్ కాలేజీలు, అదేవిధంగా బాలికల కోసం సైన్స్, ఆర్ట్స్ కాలేజీల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈనెల 25 లోపు దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష మే 15న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు అధికారిక వెబ్సైట్లు చూసుకోవచ్చు అని తెలిపారు. దరఖాస్తులను వెబ్ సైట్ల ద్వారానే అందజేయాలని అన్నారు.

# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**



**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 14 :**

దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని.. మంగళవారం పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు.. నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు.

# అంబేద్కర్ కృషి మరువలేనిది

## ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 14 :**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం రామచంద్రపురం పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా రాంచంద్రపురం లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి లు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన సేవ మరువలేనిది అన్నారు.?ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, నందరెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నారాయణరావు. శ్రీనివాసరావు. ప్రభాకర్. శరత్. కనకరాజు. జి మల్లేష్. రాములు.పద్మావతి, కవిత. రాజేశ్వరి. మల్లేశ్వరి .ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం: కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 14 :**

భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా అమీన్‌పూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసి ఘన నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భారతదేశానికి రాజ్యాంగ రూపకర్తగా, గొప్ప సామాజిక సంస్కర్తగా, ప్రజాస్వామ్య విలువలకు పునాది వేసిన మహానుభావుడిగా అంబేద్కర్ సేవలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాలు, మహిళల సాధికారత కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి, భావితరాలకు మార్గదర్శకుడిగా నిలిచారని తెలిపారు.

# అక్కంపల్లిలో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**వలిగొండ ఏప్రిల్ 14 మీడియా టుడే**



మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో మంగళవారం స్ఫూర్తి యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జి నరసింహ,ఎర్ర సైదులు,మహేందర్, బాలరాజ్,బాలేశ్వర్,సురేష్, శ్రీకాంత్,రాజు, సిసిందర్, ఎల్లస్వామి,లక్ష్మణ్,శంకరయ్య,నరసింహ, ప్రభాకర్, యాదయ్య, వెంకటయ్య, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామ స్వామి దేవాలయ మండపానికి విరాళం

**నడిగూడెం, ఏప్రిల్ 14 (మీడియాటుడే)**



శ్రీకోదండరామ స్వామి దేవస్థానం నడిగూడెం దేవాలయాముకు అనుసం ధానంగా రామ్ నగర్ లో నిర్మాణం చేస్తున్న కళ్యాణ మండప విరాళ దాతలు వేణుగోపాలపురం గ్రామ వాస్తవులు వెంపటి యాదగిరి ధర్మపత్ని స్నేహ 100 కట్టల సిమెంట్ సుమారుగా 32000-00విరాళంగా ఇచ్చినారు వారికి శ్రీ కోదండ స్వామి అనుగ్రహం కలుగజేయమని కోరుకుం టున్నాము ఇట్లు దేవాలయ కమిటీ అధ్యక్షుడు భవిరిశెట్టి వెంకటరత్నం కొండా వెంకట సత్యనారాయణ .వందనపు దయాకర్ వందనపు సూర్యప్రకాశరావు చెన్నూరు వెంకటేశ్వర్లు (బాబు) దివ్వెల శ్రీనివాసరావు బుస్సా మహేష్ గజ్జి అప్పారావు వందనపు మోహన్ రావు బోనగిరి ఉపేందర్ చెన్నూరు లోకేశ్వరరావు ంఅ మూర్తి.వందనపు మోహన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దార్శనికులు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**- సామాజిక కార్యకర్త అంగోత్ మంగీలాల్**



**మణుగూరు ,ఏప్రిల్14(మీడియా టుడే):**
దేశ విదేశాలలో ఉన్నత చదువులు చదివి, భారత రాజ్యాంగ నిర్మాతగా, సంఘ సంస్కర్తగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని సామాజిక కార్యకర్త అంగోత్ మంగీలాల్ అన్నారు.మంగళవారం స్థానిక శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి విద్యార్థులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. చదువు - సమీకరించు నినాదంతో అందరూ ఐక్యంగా ఉండాలని చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కష్టాల్లో ఉన్న తోటి వారిని ఆదుకోవాలని అదే ఆయనకు మనం సమర్పించే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహకులు బి జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు సుహాసిని దేవి, సుజాత, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు**

**ముస్కాన్ పేట కేసిఆర్ కప్ క్రీడా ప్రాంగణం, పొత్తూరు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరు**



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 14**
సమసమాజ స్వాప్నికుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పొత్తూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముస్కాన్ పేట శివారులో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రాంగణం లో అంబేద్కర్ చిత్రపటానికి క్రీడాకారులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ "బోధించు సమీకరించు పోరాడు" అన్న ఆయన పిలుపు మనందరికీ మార్గదర్శకమని, అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించుకుందామన్నారు . ఈ కార్యక్రమంలో కేవీఎన్ రెడ్డి, సిద్ధం శ్రీనివాస్, మరిజె మోహన్ రావు, పట్నం శ్రీనివాస్, సావనపెల్లి అనీల్, ఎండి.సాదుల్, వంశీ, అవారు బాబు, ర్యాగటి రమేష్ , సాయిప్రసాద్ పట్నం మహేందర్, కొమ్ము కనుకయ్య, కూనబోయిన రఘు,నందు, సత్యం, స్వామిచరణ్, రాచకొండ అనీల్, దాసు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## గారకుంటతండాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 14)**



గరిడేపల్లి మండలం గారకుంటతండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌతమి, పంచాయతీ కార్యదర్శి రమ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# దేశానికి డా.బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివి : జిల్లా ఎస్పీ

**ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**డా.బిఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకల సందర్భంగా ఆరైవ్ - అలైవ్ లో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమాలు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 14 :**
దేశానికి డా.బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివనీ జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే కొనియాడారు.భారతరత్న డా.బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... డా.బి ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే పేరొందిన గొప్ప న్యాయవాది, మానవతావాది అని,లండన్ లో ప్రముఖ విశ్వ విద్యాలయం డా.బి ఆర్ అంబేద్కర్ కు మాస్టర్ ఆఫ్ ఆల్ సైన్సెస్ ప్రధానం చేసిందన్నారు అన్ని అంశాల్లో పట్టున్న గొప్ప సామాజిక సంఘ సంస్కర్త అని అన్నారు.దేశానికి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగమును రాసి భవిష్యత్తులో దేశం ఎదుర్కొనే అనేక సవాళ్లకు పరిష్కార మార్గాలు చూపారని కొనియాడారు.డా.బిఆర్ అంబేద్కర్ కలలుగన్నా దేశంగా, సూపర్ పవర్ గా భారత్ ఎదగాలంటే తల్లిదండ్రులు పిల్లలని చదువు వైపు ప్రోత్సాహించాలని , నేటి యువత అంబేద్కర్ ఆశయాల తో ముందుకు సాగుతూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.

**జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ కార్యక్రమాలు.**
జిల్లా వ్యాప్తంగా డా.బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకల సందర్భంగా 'ూతీతీఱఙవ ూశ్రీఱఙవ' కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా రోడ్డు భద్రతా కార్యక్రమాలు నిర్వహించి వాహనదారులు, ప్రజలతో కలిసి ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు .రోడ్డు ప్రమాదాలను తగ్గించడం,సురక్షిత ప్రయాణాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,సి.ఐ నటేష్,ఆర్.ఐ లు మధుకర్ ,రమేష్, ఎస్.ఐ కిరణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# మతాలకతీతంగా మానవత్వం వెలుగులు

**హనుమాన్ స్వామికి ముస్లిం దంపతుల సేవా కార్యక్రమం**

**సామరస్యానికి సజీవ సాక్ష్యం ప్రతి సంవత్సరం దీక్షతో సేవ కొనసాగిస్తామని సంకల్పం**

**వరంగల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14, మీడియా టుడే.**
మతం మనుషులను విడదీయడానికి కాదు, కలిపేందుకు అనే సందేశాన్ని బలంగా వినిపించిన హృద్యమైన సంఘటన వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం అశోకనగర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటన మత సామరస్యానికి, మానవత్వానికి ఒక సజీవ ఉదాహరణగా నిలుస్తోంది. గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ దంపతులు మొహమ్మద్ ఇబ్రహీం, ఆయన సతీమణి మొహమ్మద్ సుల్తానా తమ సేవా భావం, భక్తి నిబద్ధతతో అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. మంగళవారం హనుమాన్ స్వామి భక్తుల కోసం వారు స్వచ్ఛందంగా బిక్షా కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా మతాల మధ్య ఉన్న గీతలను చెరిపేశారు.కుల, మత భేదాలను పక్కనబెట్టి భక్తులకు అన్నదానం చేయడం ద్వారా వారు చూపిన మానవత్వం అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరినీ కదిలించింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, దంపతుల సేవా స్ఫూర్తిని కొనియాడుతూ అభినందనలు తెలిపారు. గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఈ కార్యక్రమంలో భాగస్వాముల య్యారు.ఈ సందర్భంగా దంపతులు హనుమాన్ స్వామి ఆశీస్సులు తీసుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. "మతాలకతీతంగా సేవ చేయడం మాకు ఎంతో సంతోషాన్ని ఇస్తుంది. మనుషుల మధ్య ప్రేమ, గౌరవం పెరగాలని కోరుకుంటున్నాం. ఇకపై ప్రతి సంవత్సరం స్వామివారికి దీక్ష చేపట్టి, ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తాం" అని మొహమ్మద్ ఇబ్రహీం, సుల్తానా తెలిపారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "ఇలాంటి సంఘటనలు సమాజానికి ఎంతో అవసరం. మతాల మధ్య సామరస్యాన్ని పెంపొందించే దిశగా ఇవి మార్గదర్శకాలు. ఈ దంపతులు చేసిన పని



నిజంగా అభినందనీయం. యువత వీరిని ఆదర్శంగా తీసుకోవాలి" అని పేర్కొన్నారు.ప్రస్తుతం సమాజంలో విభజనల మధ్య ఈ తరహా సంఘటనలు ఆశాకిరణాలుగా నిలుస్తున్నాయి. మతం అనే పేరుతో కాకుండా మానవత్వం అనే భావంతో ముందుకు వస్తే సమాజం ఎంత అందంగా మారుతుందో ఈ దంపతులు చేసి చూపించారు. వారి ఈ సేవా కార్యక్రమం కేవలం ఒక రోజు కార్యక్రమం మాత్రమే కాకుండా, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలిచే ఒక గొప్ప సందేశంగా మారింది.అశోకనగర్ గ్రామంలో జరిగిన ఈ సంఘటన ఇప్పుడు చుట్టుపక్కల ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది. మత సామరస్యాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరింతగా జరగాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచిన మానవత్వపు మధుర ఘట్టం

# అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్ - సమానత్వానికి పునాది భారత రాజ్యాంగం: ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్14(మీడియా టుడే):**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రధాన కూడలిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపూర్వమని, విద్య, ఆర్థిక, నీటిపారుదల తదితర రంగాలలో ఆయన చూపిన దూరదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందన్నారు.భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని, "ఒక వ్యక్తి ఒక ఓటు" అనే సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అన్నారు.కుల, మత భేదాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ,విభిన్న కులాలు, మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన దేశం అయినప్పటికీ భారతదేశం ఐక్యంగా నిలబడటానికి ప్రధాన కారణం రాజ్యాంగమని అన్నారు.ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారత రాజ్యాంగం చాలా తక్కువ సవరణలతోనే సమర్థవంతంగా కొనసాగుతుండటం అంబేద్కర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు.సమాజంలో మానవతా విలువలకు ప్రాధాన్యం ఇస్తూ, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సమానంగా జీవించేలా కృషి చేయాలని, అంబేద్కర్ స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.



**అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్.**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్-అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రహదారుల భద్రతపై ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం, హెల్మెట్ ,సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా అనుసరించడం, మద్యపానం చేసి వాహనం నడపకపోవడం, వేగ నియంత్రణ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజల ప్రాణ రక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు సామూహికంగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు డాక్టర్ మద్దెల శివకుమార్, సబ్బారపు మధుసూదన్ రావు, పీక కృష్ణ, కుసపాటి శ్రీనివాస్, కోలపూరి ధర్మరాజు, సలింగటి శ్రీనివాస్, కమిటీ కో-కన్వీనర్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 14)**
మండల విద్యా వనరుల(ఎమ్ ఆర్ సి ) కేంద్రం గరిడేపల్లి నందు జయంతి ఉత్సవాన్ని మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులను, స్వేచ్ఛ, సౌభ్రాతత్వాన్ని అందించటానికి ఆ మహనీయుడు చేసిన



కృషిని గుర్తు చేసుకున్నారు, ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## లండన్‌లో Dr. B. R. Ambedkar Universityలో

# ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 14:**



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు హాజరై, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, B. R. Ambedkar గారి ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయులు అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు.డా. బి.ఆర్. అంబేద్కర్ గారు లండన్‌లో ఉన్న సమయంలో ఎంతో ముఖ్యమైన పనులు చేశారు. ఆయన జీవితం లో లండన్ ఒక కీలకమైన దశగా చెప్పవచ్చు.•London School of Economics లో ఆర్థిక శాస్త్రంలో (Economics) చదివారు.Grayμs Inn లో న్యాయ విద్య (Law) అభ్యసించారు.ఆయన ఎకానామిక్స్‌లో డాక్టరేట్ (D.Sc) కూడా పొందారు.అలాగే భారత ఆర్థిక వ్యవస్థపై పరిశోధనలుబ్రిటిష్ పాలనలో భారతదేశ ఆర్థిక పరిస్థితులపై లోతైన పరిశోధనలు చేశారు.»»The Problem of the Rupeeμμ వంటి ప్రముఖ గ్రంథాన్ని రచించారు.న్యాయవేత్తగా తయారీలండన్‌లో Barrister గా శిక్షణ పొందారు.తరువాత భారతదేశంలో గొప్ప న్యాయవేత్తగా ఎదగడానికి ఇది బలమైన పునాది అయ్యింది.సామాజిక దృక్పథం అభివృద్ధియూరప్‌లోని ప్రజాస్వామ్య వ్యవస్థలు, సమానత్వ భావనలు ఆయన ఆలోచనలపై ప్రభావం చూపాయి.భారతదేశంలో అణగారిన వర్గాల కోసం పోరాడే సంకల్పం మరింత బలపడింది. రాజకీయ అవగాహన పెంపు(బ్రిటిష్ పాలన విధానాలు, చట్టాలు గురించి లోతుగా అధ్యయనం చేశారు.ఇది తరువాత భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకంగా ఉపయోగపడింది.లండన్‌లో అంబేద్కర్ గారు విద్య, పరిశోధన, మరియు ఆలోచనా పరంగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. అదే ఆయనను తరువాత భారత రాజ్యాంగ నిర్మాతగా నిలిపింది అని ఆయన అన్నారు.

# నేలకొండపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుద్దాం - నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్

**నేలకొండపల్లి ఏప్రిల్ 14 మీడియా టుడే**

నేలకొండపల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను నేలకొండపల్లిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పొట్టి శ్రీరాముడు సెంటర్లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సంతోష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ బాటలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు వంగూరు ఆనందరావు. రాష్ట్ర కార్యదర్శి అవిడికర్తలు ఈదయ. తెలంగాణ ఉద్యమకారుడు బీసీ సంఘం నాయకుడు కాసాని నాగేశ్వరరావు. నేలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ సీలం వెంకటలక్ష్మి. బి ఆర్ ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పొన్నం బ్రహ్మయ్య. సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు గొడవర్తి నాగేశ్వరరావు. నేలకొండపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అల్లం రవి.బిజెపి నాయకుడు



సుధాకర్. నేలకొండపల్లి మండలం మాలమహానాడు అధ్యక్షుడు బట్టపోతుల ప్రకాశం. నెల్లూరి భద్రయ్య.మామిడి వెంకన్న.కే వి రెడ్డి. భూక్య సుధాకర్.చెరువు నరసింహారావు.చెరుకుపల్లి రాజేష్. వినోద్ టైటాన్ పాల్గొన్నారు.

# దేగల సైదయ్య ఆశయసాధనకు ఉద్యమించాలి

### సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు



**నేలకొండపల్లి ఏప్రిల్14 మీడియా టుడే**

సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు కోరట్లగూడెం మాజీ ఎంపీటీసీ అమరజీవి దేగల సైదయ్య ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ఉద్యమించాలని పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కోరట్లగూడెం గ్రామంలో దేగల సైదయ్య 30వ వర్ధంతిని పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల కమిటీ సభ్యుడు దేగల వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ దేగల సైదయ్య పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకిత భావంతో గ్రామంలో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో కాకతీయ పేపర్ మిల్లులో విధులు నిర్వహిస్తూ సిఐటియు నాయకునిగా కార్మికులందరినీ ఐక్యం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమించారన్నారు. సొంత గ్రామం కోరట్లగూడెంలో కూడా అనతి కాలములోనే కాంగ్రెస్ కోట బద్దలు కొట్టి కమ్యూనిస్టు జెండా ఎగరవేయడంలో కీలక భూమిక పోషించారన్నారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన సిపిఐ(ఎం) ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కుటుంబ ఆర్థిక సమస్యలు వేధిస్తున్న మొక్కవోని ధైర్యంతో పార్టీ సిద్ధాంతాలే శిరోధార్యంగా భావించి గ్రామంలో యువత, మహిళలను చైతన్యపరచడం, క్రీడలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ పార్టీని అగ్రభాగాన నిలవడంలో ఆయన చూపిన నిబద్ధత, అంకితభావం నేటి తరానికి ఆదర్శమన్నారు. నేలకొండపల్లి పట్టణానికి రాకపోకలకు తీవ్ర అంతరాయంగా ఉన్న పాత కోరట్లగూడెం గ్రామాన్ని కూసుమంచి నేలకొండపల్లి ప్రధాన రహదారి వద్దకు తరలించడంలో, వేరువేరుగా ఉంటున్న ఎస్సీ బీసీ కాలనీలను కలిపి ఒకే చోట నిర్మించడంలో ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. గ్రామంలో కొంతమంది పెద్దలు వ్యతిరేకించిన వారి మాటలను పట్టించుకోకుండా ఎస్సీ బీసీ అనే తేడాలు, అంటరానితనం లేకుండా అందరినీ కలిపి తన తమ్ముడి పెళ్లి ఫంక్షన్ లో భోజనాలను ఏర్పాటుచేసి దళితుల మనసును గెలుచుకుని వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. నిత్యం ప్రజల వెన్నంటే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రతి ఒక్కరి హృదయాలను గెలుచుకున్న నాయకుడు దేగల సైదయ్య అని కొనియాడారు. పార్టీ సీనియర్ నాయకుడు ఏటుకూరి రామారావు మాట్లాడుతూ దేగల సైదయ్య ఒక వ్యక్తి కాదని మహాశక్తి అని మనుషులు పుడుతుంటారు... చనిపోతూ ఉంటారు... కానీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయే వారు కొంతమంది మాత్రమే ఉంటారని, వారిలో దేగల సైదయ్య ముందు వరుసలో నిలిచారన్నారు. గ్రామంలో రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ అభివృద్దే లక్ష్యంగా తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. గ్రామ ఎంపీటీసీగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేయడంతో పాటు సిపిఐ(ఎం), సిఐటియు నాయకునిగా ప్రజలందరిని ఐక్యం చేసి పార్టీని అగ్రభాగాన నిలపడంలో ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించడమే సైదయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంఘం జెండాను రచ్చ నరసింహారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి రచ్చ నరసహారావు, సిపిఎం కొరట్లగూడెం జోన్ బాధ్యులు పగిడిగత్తుల నాగేశ్వరావు, మందడపు మురళీ కృష్ణ, గ్రామ శాఖ కార్యదర్శి గురజాల వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు గాదె వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ గోళ్ళ పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ మాజీ ఉప సర్పంచ్ వాసంశెట్టి నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ దేగల మమత, దేగల సైదయ్య అనుచరుడు స్నేహితుడు షేక్ ఖాదర్ బాబు, మంకెనపల్లి నరసింహారావు, మంకెనపల్లి ధన కోటి, గుండా శ్రీనివాసరావు, సిరికొండ నాగబ్రహ్మం, వెంకట్రావమ్మ, ఊటుకూరి కుటుంబరావు, మీసాల విజయ్, పగిడిగత్తుల వెంకటేశ్వర్లు, సిపిఎం గ్రామ శాఖ సభ్యులు, గురజాల ఉపేందర్ రావ్, దేగల హరిప్రసాద్, శ్రీను, సైదయ్య కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**మణుగూరు ,ఏప్రిల్14(మీడియా టుడే):**

భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,అంబేద్కర్ దేశంలో అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ,ఉపాధి అవకాశాల కోసం ఆయన చేసిన కృషి అమూల్యమని తెలిపారు.రాజ్యాంగంలో దళితులకు బలమైన హామీలు కల్పించి, సమాజంలో గౌరవప్రదమైన స్థానం పొందేందుకు మార్గం సుగమం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడం ప్రతి



భారతీయుడి బాధ్యత అని అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు, సుంకన్నపల్లి నాగరాజు, కన్నెగంటి వేణు, పుదుతూరి విక్రమ్, బోయిల్ల రాజు, శ్రీరామ్ మూర్తి, రవి, సందీప్, మధు, ప్రశాంత్, సిద్దెల కృష్ణ, లింగంపల్లి రమేష్, రావులపల్లి వెంకటేశ్వర్లు,అనిల్ కుమార్, ప్రవీణ్, మధు భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల పేద ప్రజల దేవుడు అంబేద్కర్

### కడియాల పద్మ సర్పంచ్



( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 14 )

భారత దేశంలో ఆర్థిక అసమానతలు లేని, కుల, మత రహితసమాజాన్ని సృష్టించడమే లక్ష్యంగా బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించినారని, ఆ రాజ్యాంగ పలాలనే మనం అనుభవిస్తున్నామని, గానుగబండ గ్రామ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య అన్నారు. ఈరోజు గరిడేపల్లి మండలంలోని గానుబండ గ్రామ పంచాయతీలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ గారు ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించి, ఆర్థికంగా బలపడి సమాజంలో గౌరవంగా జీవించాలని, ఆయన కన్న కలలను నిజం చేయాల్సిన బాధ్యత మనందరిపై వున్నదని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతివేడుకలు



( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 14)

గ్రామపంచాయతీ గరిడేపల్లి పరిధిలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు శ్రీమతి మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ గారి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సర్పంచ్ గారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు సర్పంచ్ గారు మాట్లాడుతూ అంబేద్కర్ గారు అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ సౌభ్రాతత్వం సమాన హక్కులు కల్పించుటకు కృషిచేసిన మహానీయుడు అని గుర్తు చేస్తూ కొనియాడినారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాతంగి సంజీవ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు వార్డ్ మెంబర్లు సూపర్వైజర్ అంజయ్య ఏఎన్ఎం కవిత అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ వివో ఏలు గ్రామ పంచాయతీ సిబ్బంది మేకపోతుల అఖిల్ గౌడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా 135వ జయంతి వేడుకలు

### తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి , మంత్రులు మరియు సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న టీపీసీసీ ఎస్సి సెల్ అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ.



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 14 :**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా సందర్భంగా కరీంనగర్ జిల్లా మానకొండూర్ ఎమ్మెల్యే. డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ లోయర్ ట్యాంక్ బండ్ వద్ద మనం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నాం. ఈ పవిత్ర సందర్భంలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి ఇక్కడ నిలబడి ఉండటం నా జీవితంలో ఎంతో గర్వకారణమైన క్షణం. మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యుడిగా, టీపీసీసీ ఎస్సి సెల్ అధ్యక్షుడిగా ఈ వేదికపై మాట్లాడుతున్నందుకు ఆనందం వ్యక్తం చేస్తున్నాను. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు. ఆయన ఒక విప్లవం! ఆయన ఒక ఆలోచనా ధార! ఆయన భారతదేశానికి సమతా, స్వాతంత్ర్యం, సమానత్వం అనే మూడు స్తంభాలను నిర్మించిన మహానుభావుడు. 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మౌలు గ్రామంలో ఒక దళిత కుటుంబంలో జన్మించిన ఆయన ఆ కాలంలోనే లండన్, అమెరికా వంటి దేశాల్లో ఉన్నత విద్య అభ్యసించి, డాక్టరేట్ పొందిన మొదటి దళితుడు. కానీ ఆయన ఎప్పుడూ తన వ్యక్తిగత విజయాల కోసం ఆగలేదు. “నా జీవితం దళితులు, శోషితులు, వెనుకబడిన వర్గాల కోసం” అని ప్రతిజ్ఞ చేశారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత ప్రగతిశీలమైన రాజ్యాంగం. ఆ రాజ్యాంగంలోనే సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, అనే మూడు ఆదర్శాలు స్పష్టంగా ఉన్నాయన్నారు.“విద్య, సంఘటన, సంఘర్షణ” అనే ఆయుధాలతో ప్రతి దళితుడికి, ప్రతి బహుజనుడికి ఆయన మార్గం చూపారు. ఈరోజు తెలంగాణలో మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అంబేద్కర్ ఆదర్శాలు జీవం పోసుకుంటున్నాయి. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీల కోసం ప్రత్యేక పథకాలు, ఉద్యోగ అవకాశాలు, విద్యా సౌకర్యాలు, భూమి పంపిణీ -- ఇవన్నీ అంబేద్కర్ కలలను సాకారం చేస్తున్నాయి. మన మానకొండూర్ నియోజకవర్గంలో కూడా ఎస్సి సమాజం అభ్యున్నతి కోసం నేను నిరంతరం కృషి చేస్తున్నాను. టీపీసీసీ ఎస్సి సెల్ ద్వారా ప్రతి దళిత యువకుడికి, యువతికి విద్య, ఉపాధి, సామాజిక న్యాయం కల్పించడమే మా లక్ష్యం. అంబేద్కర్ చెప్పినట్లు -- “నేను జీవించి ఉన్నంత కాలం దళితుల హక్కుల కోసం పోరాడతాను. నేను చనిపోయినా నా ఆదర్శాలు ఆ పోరాటాన్ని కొనసాగించాలి.” అన్న మాటలు ఈరోజు మనకు స్ఫూర్తి. మనం అందరం కలిసి అంబేద్కర్ ఆదర్శాలను జీవితంలో అమలు చేద్దాం.కులాలు, మతాలు లేని సమాజాన్ని నిర్మించుకుందాం . ప్రతి దళిత బిడ్డ చదువుకొని, ఉద్యోగం చేసి, నాయకుడవ్వాలి. అందుకే ఈ జయంతి కేవలం జ్ఞాపకం కాకుండా, ప్రతిజ్ఞగా మారాలని పిలుపునిచ్చారు.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**రక్తం చిందించకుండా శాంతితో యుద్ధాన్ని గెలవచ్చని మహాత్మా గాంధీ నిరూపిస్తే**

**ఆ దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా పరిపాలించవచ్చని నిరూపించింది బాబాసాహెబ్ అంబేద్కర్**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 14:**
మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో అంబేద్కర్ పాత్ర అంతే ఉంది.దేశానికి రెండు కళ్లు మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్.అంబేద్కర్ ఆలోచనలను ప్రపంచం అనుసరిస్తోంది.విద్య ఒక్కటే మన జీవితాలని మారుస్తుందని అంబేద్కర్ నమ్మారు.అంబేద్కర్ ఆలోచనే ప్రజా పాలన విధానం.ఆర్టికల్ 3 ద్వారానే సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు.తెలంగాణ ఉద్యమంలో బడుగు బలహీన వర్గాలే ముఖ్య పాత్ర పోషించాయి.పాటతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన గద్దరన్న పాత్రను మరిచిపోతారని ఎవరైనా అనుకుంటే అది వారి భ్రమనే.జయ జయహే తెలంగాణ గీతాన్ని రాసిన అందేశ్రీ మనవాడు కాదా?.ఆనాటి పాలనతో పోలిస్తే ఈ ప్రజా ప్రభుత్వంలో దళితులకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం.దళిత బిడ్డ స్పీకర్ గా ఉన్నారని అసెంబ్లీకి రాకుండా ఆయన్ని అవమానిస్తున్నారు. దళిత బిడ్డలు ఆర్థిక మంత్రిగా ఉండొద్దా.. ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండొద్దా. దళితులను అవమానపరిచిన వాళ్లను ఒకసారి మైక్ ఇవ్వండి అని దళితుడిని అడిగేలా చేసింది ప్రజా ప్రభుత్వం. అన్ని రంగాల్లో దళిత గిరిజనులకు ప్రాధాన్యత కల్పిస్తున్నాం.ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచిన ఘనత ప్రజా ప్రభుత్వానిది.కులాల అంతరం తొలగి పోవాలని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. పేదలకు విద్య అందాలన్న అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నాం.నాణ్యమైన విద్య అందించాలన్న ఆశయంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకొస్తున్నాం .రెండేళ్లల్లో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం.. ఇందులో ఎక్కువ దళితులు, గిరిజనులకు ఇచ్చింది వాస్తవం కాదా మీరే ఆలోచించండి. 87 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఉద్యోగాలు లభించాయి.మేం నిరంతరం పనిచేస్తుంటే.. వెనక నుంచి కొందరు కుట్రలు చేసి, గోతులు తవ్వుతున్నారు.గోతులు తవ్వే వారిని ఆ గోతిలోనే పాతిపెట్టే పని మీరు చేయాలి.పదేళ్ల విధ్వంసాన్ని సరిచేస్తూ మేం ముందుకు వెళుతున్నాం.గత పదేళ్లలో పెద్ద పెద్ద ప్రసంగాలు చేసిన నాయకులు ఒక్కసారైనా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారా ఆలోచించండి.ప్రజా పాలనను, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకునే బాధ్యత మనది.నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది.దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారు.50 శాతం ప్రాతిపదికన పెంచుతామని దక్షిణాది రాష్ట్రాల సీట్ల కోటా తగ్గించాలని చూస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలలో మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంది.ఈ చిన్న లెక్క కేంద్ర మంత్రులుగా ఉన్నవాళ్ళకి తెలియడం లేదా?.రాజ్యాధికారం అంతిమ లక్ష్యం అని అంబేద్కర్ చెప్పారు.దక్షిణాది రాష్ట్రాల్లో ప్రో రేటా ప్రకారం సీట్ల పెంపు కోసం మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది.మంచి పనికి మా ప్రభుత్వం ముందుంటుంది.ఈ ప్రభుత్వం మీది.. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీది.

# ఇల్లంతకుంట ఉప మండల హిందూ సమ్మేళన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 14**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని స్థానిక వాణినికేతన్ హైస్కూల్లో ఆవరణలో ఇల్లంతకుంట ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు తూముకుంట మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన గోడపత్రిక , కరపత్రం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా తూముకుంట మోహన్ రెడ్డి మాట్లాడుతూ అసంఘటితంగా ఉన్న హిందూ సమాజాన్ని ఏకత్రాటిపై సంఘటిత పరచాలని ఉద్దేశంతోనే హిందూ సమ్మేళన బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ నెల 21 తేదీ న మంగళ వారం రోజున సాయంత్రం 5 గంటలకు గంగాధర క్షేత్రం ప్రక్కన ఉన్న స్థలం లో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు.ఈ సమ్మేళనానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఖండ జాగరణ సమితి సభ్యులు బత్తిని ఆంజనేయులు, కాసుపాక కిషన్, ఎగుర్ల శ్రీనివాస్, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ప్రధాన కార్యదర్శి ఈదుల రవీందర్ రెడ్డి, కోశాధికారి నార్ల రామ్ కిషన్, అనంతారం గ్రామ సర్పంచ్ వోల్లాల రజిత వెంకటేశం,హిందూ



సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు డాక్టర్ జగన్ మోహన్ రావు , వీరారెడ్డి , బొల్లం ధనుంజయ్ , మాజీ సర్పంచ్ కునబోయిన బాలరాజు, పర్స అయిలయ్య, అక్కెం నాగరాజు,బత్తిని స్వామి,పండుగ వెంకటి,అన్నాడి నవీన్ రెడ్డి,సార శశికాంత్,సింగరి శ్రీనివాస్,నారెడ్డి కిషోర్,నార్ల దినేష్,మొగిల్లా బాబు,కుమ్మరివేణి సత్యనారాయణ, సింగరి, శ్రీనివాస్, తిప్పారపు రామకృష్ణ, శిరవేణి అంజి, సార రాజు, కోమిటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సార శంకర్, సిరవేణి నర్సయ్య, ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి . తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సమ సమాజ నిర్మాణం మనందరి బాధ్యత - ఎమ్మెల్యే జారె**

దమ్మపేట, ఏప్రిల్ 14 (మీడియా టుడే): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దమ్మపేట మండలంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ వంటి మహత్తర విలువలను అందించిన మహానేత అంబేద్కర్ అని కొనియాడారు.ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ బాటలో నడుస్తూ విద్య,



సమాన హక్కులు,సామాజిక అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అంబేద్కర్ ఆశయాల అమలుకు కట్టుబడి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు.సమాజంలో వివక్షలకు తావులేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం మనందరి బాధ్యత అని,అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగపతి, సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వాసం రాణి, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామపంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి

# పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించిన సర్పంచ్ మట్టపల్లి నరేష్

**అనంతగిరి (మీడియా టుడే ) ప్రతినిధి వెంకటేశ్వర్లు ఏప్రిల్ 14**
అనంతగిరి మండలం పాలవరం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాల యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా సర్పంచి మట్టపల్లి నరేష్ మాట్లాడుతూ దేశానికి దిశానిర్దేశం చేసిన దిక్సూచి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్..భారత జాతి గర్వించదగ్గ నాయకుడు, భారత



రాజ్యాంగ నిర్మాత,దిక్కుతోచని స్థితిలో ఉన్న దేశానికి దిశానిర్దేశం చేసి మార్గాన్ని చూపిన మహనీయుడు,సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త,రాజనీతిజ్ఞుడు, ఆర్థికవేత్త విశ్వ విజ్ఞాన మూర్తి సమానత్వ స్ఫూర్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.అలాంటి మహనీయుని త్యాగాలు,ఆశయాలు వృధా కారాదని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అయినా అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్టపల్లి నరేష్, కార్యదర్శి వెంకటేష్, ఉపసర్పంచ్ అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రామకోటయ్య, శ్రీకాంత్, శ్రీను, పరశురాములు, నాగేంద్రబాబు, వసంత్, గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలు పాటించండి

**ఎస్జిపిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
అంబేద్కర్ చూపిన బాటలో పెన్షనర్ల హక్కుల సాధనకై పోరాటం సాగిస్తున్నామని,అంబేద్కర్ ఆశయాలు చిత్తశుద్ధి తో పాటించటమే అంబేద్కర్ కు నిజమైన స్మరణ అవుతుందని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిపిఏటి) జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.మంగళవారం నాడు ఎస్జిపిపిఏటి జిల్లా కార్యాలయం కృషిభవన్ లో రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న బిఆర్అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షప్రధానకార్యదర్శులు పరిశపుల్లయ్య, రవికుమార్ లు పూలమాలతొ



అలంకరించారు.దేశంలో ప్రజలందరికి సమాన హక్కులు, అట్టడుగు వర్గాలలో అక్షరాస్యత , మనిషిని మనిషిగా చూసే సమాజం కోసం అంబేద్కర్ కలలు కన్నారని వక్తలు రాయల రవికుమార్, అంజనరాజు, ప్రసాదరావు, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్జిపిపిఏటి జిల్లా నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు తాడిఅంజలి, పెదమళ్ళసత్యనారాయణ, కొలికొండ శరత్ బాబు, బెల్లం రాధాకృష్ణ మూర్తి, ఊడుగుసుధాకర్, హుస్సేన్, చాపలమడుగుసుధాకర్, చీదిరాల వెంకటేశ్వరావు, ఆదినారాయణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.


# అంబేద్కర్ ఆశయాలు పాటించండి

**-ఎస్జిపిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



అంబేద్కర్ చూపిన బాటలో పెన్షనర్ల హక్కుల సాధనకై పోరాటం సాగిస్తున్నామని ,అంబేద్కర్ ఆశయాలు చిత్తశుద్ధి తో పాటించటమే అంబేద్కర్ కు నిజమైన స్మరణ అవుతుందని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిపిఏటి) జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు. మంగళవారం నాడు ఎస్జిపిపిఏటి జిల్లా కార్యాలయం కృషిభవన్ లో రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న బిఆర్అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షప్రధానకార్యదర్శులు పరిశపుల్లయ్య, రవికుమార్ లు పూలమాలతొ అలంకరించారు.దేశంలో ప్రజలందరికి సమాన హక్కులు, అట్టడుగు వర్గాలలో అక్షరాస్యత , మనిషిని మనిషిగా చూసే సమాజం కోసం అంబేద్కర్ కలలు కన్నారని వక్తలు రాయలరవి కుమార్, అంజనరాజు, ప్రసాదరావు, వెంకటేశ్వర్లు పేర్కొన్నార ు.కార్యక్రమంలో ఎస్జిపిపిఏటి జిల్లా నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు, తాడిఅంజలి, పెదమళ్ళసత్యనారాయణ, కొలికొండ శరత్ బాబు, బెల్లం రాధాకృష్ణ మూర్తి, ఊడుగుసుధాకర్, హుస్సేన్, చాపలమడుగుసుధాకర్, చీదిరాలవెంకటేశ్వరావు, ఆదినారాయణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.


## కండ్లపల్లి గ్రామంలో ఘనంగా

# అంబేద్కర్ జయంతి వేడుకలు

**మాజీ ఎంపీటీసీ సోమన్నగ్రర్తి శ్రీనివాస్ పాల్గొని నివాళులు అర్పణ**

**(వికారాబాద్ మీడియా టుడే ఏప్రిల్ 14 )**



వికారాబాద్ జిల్లా పూడూరు మండలం కండ్లపల్లి గ్రామంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోమన్నగ్రర్తి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ గారి ఆలోచనలు మరియు రాజ్యాంగం పట్ల ఆయన చేసిన సేవలు భారత దేశానికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం అంబేద్కర్ గారి బాటలో నడవాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం మల్లయ్య, ఆలూరు అనిల్, పెండ మల్లేష్, పెండ విట్టలయ్య, చింతకింది బాలయ్య, బేకరి సురేష్, నాంచారి మల్లేష్, నాంచారి రమేష్, తదితరులు పాల్గొని అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు.

## నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ వై పండరి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అఖిల్, జి. ఎగ్జిక్యూటివ్ మెంబర్ జి. ప్రభాకర్ తదితర కమిటీ సభ్యులు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకుంటూ సమాజంలో సమానత్వం, న్యాయం, హక్కుల సాధన కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని, ముఖ్యంగా యువత వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు.

# ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ

**నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్**

**సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా సభ్యులు**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో నేషనల్ హ్యూమన్ రైట్స్, సోషల్ జస్టిస్, సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా సంస్థ రాష్ట్ర వైస్ చైర్మన్ వై పండరి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బైండ్ల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి అఖిల్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి మానవతా సేవలను చాటారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకుంటూ సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, కమిటీ సభ్యులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగాని యామకనియామకపత్రం అందుకున్న బచ్చలకూరి

**నేలకొండపల్లి ఏప్రిల్ 14 మీడియా టుడే**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చే తుల మీదుగా మంగళవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియామక పత్రాన్ని అందుకున్న బచ్చలకూరి నాగరాజు. ఈకార్యక్రమంలోడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ శాఖ మాత్యుత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్,మట్ట రాగామయి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ,మాజీ అద్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు: నివాళులర్పించిన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, IPS



**(వికారాబాద్ వీడియో టుడే ఏప్రిల్ 14)**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఖూూ ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ గారు అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని పేర్కొన్నారు.అంబేద్కర్ గారు సమసమాజ స్థాపన కోసం పరితపించిన విశ్వమానవుడని ఎస్పీ అభివర్ణించారు. నేటి యువత, ముఖ్యంగా విద్యార్థులు అంబేద్కర్ క్రమశిక్షణను, పట్టుదలను అలవరచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, ప్రాథమిక హక్కులు లభిస్తున్నాయని, ఆ హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటూ, చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రాన్ని తప్పకుండా పాటించాలని ఎస్పీ గారు సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తితో శాంతిభద్రతల పరిరక్షణలో నిబద్ధతతో పనిచేస్తూ, సామాన్య ప్రజలకు చేరువైనప్పుడే బాబాసాహెబ్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ వీరేష్, ఆర్.ఐ లు నాగరాజు, శ్రీశైలం, ఎస్సైలు, ఆర్.ఎస్సైలు మరియు పోలీస్ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

## ఘనంగా బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 14**



ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు అధ్యక్షులు తడ్కపల్లి భూమయ్య , మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి , మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, మాజీ సర్పంచ్ పోతారాజు పరశురాం , జిల్లా ఎస్సీ సెల్ నాయకులు బడుగు లింగం , కాసుపాక సురేష్ , సోషల్ మీడియా అధ్యక్షుడు కాసుపాక రమేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## అంబేడ్కర్ అందరివాడు ఆయన బాటలోయువత నడవాలి

### బీఎస్పీ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు పిలుపు

**నేలకొండపల్లి ఏప్రిల్ 14 మీడియా టుడే**



బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలోమంగళవారం నేలకొండపల్లి ప్రధాన పొట్టి శ్రీరాములు సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. బహుజన సమాజ్ పార్టీ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అంబేద్కర్ ఒక కులానికో మతానికో చెందిన వ్యక్తి కాదని ఆయన అందరివాడని బాబురావు కొనియాడారు. యువత అంబేడ్కర్ బాటలో పయనించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నేలకొండపల్లి మండల ఇంచార్జి ఉడుం నర్సింహారావు, బీఎస్పీ పైనంపల్లి గ్రామ అధ్యక్షుడు కుక్కల కనకరావు, సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరావు.ఏటుకూరి రామారావు, రామిరెడ్డి, పగిడి కత్తుల నాగేశ్వరరావు, చంద్రయ్య, రిహాబిలిటేషన్ ఆఫ్ గౌతమ బుద్ధ చక్రవర్తి సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కట్టెకోల వెంకటేశ్వరరావు గౌడ్, పలు రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

### ఘనంగా నివాళులర్పించిన పోలీస్ కమిషనర్




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత గౌరవప్రదంగా నిర్వహించారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కమిషనరేట్ కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ఆధునిక భారతదేశ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషి అనన్య సామాన్యమని కొనియాడారు. సమానత్వం, న్యాయం మరియు సౌభాతృత్వం ప్రాతిపదికన సమాజాన్ని స్థాపించడానికి ఆయన చేసిన నిరంతర పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడాలని సి.పి. గౌష్ ఆలం స్పష్టం చేశారు. ప్రతి పౌరుడికి, ముఖ్యంగా అణగారిన వర్గాలకు హక్కులు అందేలా చూడటం మన బాధ్యత అని అన్నారు. ప్రజా సేవకులు అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని చిత్తశుద్ధితో, సామాజిక స్పృహతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, జానిమియా, కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ సరిలాల్ , సబ్ ఇన్‌స్పెక్టర్లు మరియు కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మె పై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి

### మంత్రి పొన్నం ప్రభాకర్



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే ఏప్రిల్ 14**

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయి. ఆర్టీసీ విలీనానికి సంబంధించి కమిటీ పని చేస్తుంది ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు చెప్పుకోవడానికి మా తలుపులు తెరిచే ఉన్నాయి. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చు అని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలనీ ఉద్యోగుల సమస్యలను సామరస్యపూర్వకంగా చర్చల ద్వారా పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం మరియు కార్మిక సంఘాలకు సంబంధించిన అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయని, ఈ రెండు అంశాలు తప్ప మిగతా ఉద్యోగుల సమస్యలపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉద్యోగుల సమస్యలు వినేందుకు ఎల్లవేళలా తమ తలుపులు తెరిచి ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు.ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగులకు 2.1 శాతం డీఏ అమలులోకి తీసుకువచ్చామని, ప్రస్తుతం ఎలాంటి డీఏ బకాయిలు లేవని తెలిపారు.ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ అంశం కూడా ఆలోచిస్తున్నామని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు. ఆర్టీసీ ఉద్యోగుల విలీనంపై గత ప్రభుత్వం 9 సెప్టెంబర్ 2023న కమిటీ ఏర్పాటు చేసిందని ఎన్నికల షెడ్యూల్ కు 10 రోజులకు ముందు హడావిడిగా విలీనం అంశాన్ని ముందుకు తీసుకువచ్చారని గుర్తుచేశారు.గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా,కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి, జీఏడి సెక్రటరీ, రోడ్డు రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి మరియు ఆర్టీసీ ఎండీ సభ్యులుగా ఉన్నారని తెలిపారు.కమిటీ ఏర్పాటు అయిన 10 రోజుల్లోనే అక్టోబర్ 10, 2023న ఎన్నికల షెడ్యూల్ విడుదలై, నవంబర్ 30న ఎన్నికలు జరిగి, డిసెంబర్ 3న ఫలితాలు వచ్చాయని చెప్పారు. డిసెంబర్ 7, 2023న ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కుదురకముందే మార్చి 16, 2024న లోకసభ ఎన్నికల షెడ్యూల్ రావడంతో జూన్ 6 వరకు సుదీర్ఘంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని వివరించారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు మహా లక్ష్మీ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి, ఆర్టీసీ సేవలను బలోపేతం చేసినట్లు మంత్రి తెలిపారు. ఒకప్పుడు ఉనికికే ప్రశ్నార్థకంగా ఉన్న ఆర్టీసీ, ప్రస్తుతం 90కి పైగా డిపోలు లాభాల్లో నడుస్తున్నాయని వెల్లడించారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌలభ్యం ఈ మూడు అంశాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగుల ప్రభుత్వ విలీనంపై సంస్థ మరియు ఉద్యోగుల అంశాలు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులపై కమిటీ సమగ్ర అధ్యాయనం అవసరమని చెప్పారు.ప్రస్తుతం ఆర్టీసీ క్రమంగా కోలుకుంటున్న సమయంలో సమ్మె నిర్ణయం సరైంది కాదని, ఇది సంస్థకు మరియు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుందని విజ్ఞప్తి చేశారు.ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసీకి అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. గతంలో రూ.1205 కోట్లుగా ఉన్న పీఎఫ్ బకాయిలను రూ.600 కోట్లకు తగ్గించామని, రూ.690 కోట్లుగా ఉన్న సిసిఎస్ బకాయిలను రూ.300 కోట్లకు తగ్గించామని చెప్పారు.ఇప్పటి వరకు 2978 కొత్త బస్సులను ప్రవేశపెట్టడంతో పాటు, 1134 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. కొత్త ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షలు పూర్తయ్యాయని, త్వరలోనే వారు విధుల్లోకి రానున్నారని పేర్కొన్నారు ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు

# "నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు"

### -అంబేద్కర్ చూపిన బాటలో అధికారులు, ప్రజలకు న్యాయం చేయాలి- ఏలూరి శ్రీనివాసరావు




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షులు, టీజీఈ జెఎసి సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా , గెజిటెడ్ భవన్ నందు అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, చైతన్యానికి నిలువుటద్దం, సామాజిక విప్లవానికి నిలువెత్తు రూపం డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ సామాజిక సమస్యల విష వలయంలో చిక్కుకున్న సమాజాన్ని మేల్కొలిపి, సమానత్వపు వెలుగులను ప్రసాదించిన జ్ఞాన సూర్యుడు అంబేద్కర్ కేవలం సామాజిక సంస్కర్త మాత్రమే కాదు, అద్భుతమైన ఆర్థికవేత్త కూడా, మనిషి ఎదుర్కొన్న సామాజిక సమస్యల వలన ఆర్థిక అవకాశాలను కూడా దెబ్బతీస్తుందని ఆయన విశ్లేషించారు. భారత రూపాయి సమస్యలపై ఆయన చేసిన పరిశోధనలే నేటి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బి ఐ ) ఏర్పాటుకు పునాదులు వేశాయి. 8 గంటల పని దినం, మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు, కనీస వేతనం వంటి హక్కులను కల్పించి, ఆర్థికంగా అణగారిన వర్గాల ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేశారు."బోధించు, సమీకరించు, పోరాడు" అనే నినాదంతో కోట్లాది మంది జీవితాల్లో ఆత్మగౌరవ జ్యోతిని వెలిగించిన మహనీయుడు బాబాసాహెబ్. ఆయన కన్న కలలు కన్న 'సమసమాజం' దిశగా అడుగులు వేయడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఆయన చూపించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని, భారత రాజ్యాంగం ద్వారా ఉద్యోగులకు నాయకులకు ప్రజాస్వామ్యవాదులకు వచ్చిన అవకాశాలను ప్రజలకు న్యాయాన్ని అందించడంలో ముందు ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిజిఓ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొండపల్లి శేషు ప్రసాద్,జిల్లా ట్రెజర్ సూరంపల్లి రాంబాబు, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు జి రమేష్, కనపర్తి వెంకటేశ్వర్లు, హరీష్, తమ్మిశెట్టి శ్రీనివాస్, తాజుద్దీన్, మేకల గోపాలకృష్ణ, గుమ్మడి మల్లయ్య, పుష్పరాజ్, జి శంకర్, వెటర్నరీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం రమేష్, 475 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్, జిల్లా కార్యదర్శి వినోద్, రాష్ట్ర బాధ్యులు అంతోటి తిరుపతిరావు, మురళీకృష్ణ, క్రిష్ణ కిరీటి, ప్రిన్సిపాల్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సింహాచలం, ఎల్ వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్, అరుణ జ్యోతి, కోటేశ్వరరావు, ఎస్ బి కే నారాయణ రావు , నాగయ్య, ఉమామహేశ్వర్ రెడ్డి, గోపాలరావు, నాగేశ్వరరావు, అరుణ కుమారి, అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ బాలాజీ, కిషోర్, లైబ్రరీ అసోసియేషన్ బాధ్యులు ఎం ప్రసాద్, ఫణి కుమార్, మోహన్, జిజెఎల్ఏ జిల్లా బాధ్యులు నాగేశ్వరరావు, టైగ్లా జిల్లా అధ్యక్షులు భరత్ సతీష్ రెడ్డి, 711 జిల్లా కార్యదర్శి కిషోర్, వినయ్, గ్లాట్ రాష్ట్ర అధ్యక్షులు లింగ నాయక్, టి రామారావు, డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాబు రత్నాకర్, కళాశాల విద్య అసోసియేషన్ బాధ్యులు కే కిరణ్ కుమార్, బూరుగు శ్రీనివాస్, డాకూరి బంగారి, వెటర్నరీ డిపార్ట్మెంట్ నాగేశ్వరరావు, కోపరేటివ్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ అధికారి బాలాజీ, డాక్టర్ బాబు జాన్, తదితర గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 135 వ జయంతి వేడుకలు

**వలిగొండ ఏప్రిల్ 14 మీడియా టుడే**

మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు .గ్రామ అభివృద్ధి ప్రదాత చేగురి మల్లేశం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.గ్రామంలో పలు వీధుల్లో ఆట పాటలతో అంబేద్కర్ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరంవారు మాట్లాడుతూఅంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని,



అంటరా నితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం,తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం గ్రామస్తులకు అన్నప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో పహిల్మాన్ పురం సర్పంచ్ బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ మాజీ సర్పంచ్ చేగురి బిక్షపతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు, మల్లేషన్న కమిటీ సభ్యులు,అంబేద్కర్ యూత్ సభ్యులు,స్నేహ యూత్ సభ్యులు, యువజన సంఘాలనాయకులు, మహిళలు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో లో అంబేద్కర్ కు పూల మాల వేసి నివాళి అర్పించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే ఏప్రిల్,14 2026:**
డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని కాంత చౌరస్తాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయానికి ప్రతీకగా, సమానత్వానికి మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.అనంతరం అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తరించేందుకు సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. యువత, మహిళలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణపై నినాదాలు చేశారు.అంబేద్కర్ ఆలోచనలు సమాజ మార్పుకు దిక్సూచిగా నిలుస్తాయని, విద్య మరియు అవగాహన ద్వారానే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యమని గడ్డం వంశీ కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించిన సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ



**మునగాల ఏప్రిల్ 14 (మీడియా టుడే) -:**
మునగాల మండలం నరసింహపురం గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో. భారత రత్న. రాజ్యాంగ నిర్మాత బడుగు బల హీన వర్గాల. ఆశాజ్యోతి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి. పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించిన. గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. ఈ సందర్భంగా సర్పంచ్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగ గ్రహీత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్. వార్డ్ సభ్యులు. పచ్చిపాల అశ్విని వీరబోయిన నరేష్. మీసాల బిక్షం పంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్. వార్డ్ సభ్యులు. పచ్చిపాల అశ్విని వీరబోయిన నరేష్. మీసాల బిక్షం పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు. గ్రామ పెద్దలు..దళిత నాయకులు యువత. గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనతో దేశాభివృద్ధి సాధ్యం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్/ మీడియా టుడే,ఏప్రిల్ 14, 2026:**
రాజ్యాంగ నిర్మాత, సమానత్వ సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన తో దేశాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ 175 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐ.బి చౌరస్తాలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బి. సి. సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, ఇన్చార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, వివిధ బిసి సంఘాల నాయకులతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించడమే కాకుండా సమాజంలో సమానత్వం, మహిళల అభివృద్ధి, కుల, మత, వర్ణ, వర్గ ప్రాంత విభేదాలు లేకుండా దేశ పౌరులుగా అందరూ సమానమైన అని తెలుపుతూ రాజ్యాంగ రచన చేశారని, విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆనాటి సమాజంలోని అసమానతలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి, సమాన అవకాశాల కోసం రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. మన దేశ రాజ్యాంగం వివిధ దేశాల రాజ్యాంగాల ప్రేరణతో రూపొందించబడిందని, తద్వారా నేడు దేశ పరిపాలన సులభతరమైందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు రాజ్యాంగం ప్రకారమే జరుగుతోందని, ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు, స్వేచ్ఛగా జీవించే హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించబడిందని తెలిపారు.డి సి పి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వ మానవతావాది అని, అందరి వాడని తెలిపారు. తాను ఎదుర్కొన్న కష్టాలు మరెవ్వరూ అనుభవించకూడదనే సంకల్పంతో సమానత్వానికి పునాది వేశారని తెలిపారు. మహిళలకు అవకాశాలు కల్పించడం, కార్మికులకు 8 గంటల పని విధానం అమలు, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం వంటి కీలక సంస్కరణలకు కృషి చేశారని అన్నారు.అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బీర్పూర్ శ్రీనివాస్ రచించి, మామిళ్ళ లచ్చన్న ఆలపించిన గీతాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రతిబింబిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నాటకాలు అందరినీ అలరించాయి. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకాలు అందజేశారు. అనంతరం రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద మంచిర్యాల పట్టణంలోని ఐ. బి. చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, బి.సి. సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

### చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుదీర్- మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**నడిగూడెం ,ఏప్రిల్ 14 (మీడియా టుడే)**
భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల వారికి అవకాశాలు కల్పించిన గొప్ప మహానీయులు మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల వ్యాప్తంగా వాడవాడల అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ కుల మతాలకతీతంగా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారని, మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా అంబేద్కర్ దేవుడిదేనని తెలిపారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం దేశ ప్రజలందరూ పనిచేయాలని కోరారు.అనంతరం జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్, తహసిల్దార్ సోమపంగు సూరయ్య,యస్ ఐ అజయ్ కుమార్,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు,మొలుగూరి సైదులు మాదిగ, ఎంఈఎస్ నాయకులు గంట పంగు నాగరాజు,వార్డు సభ్యులు దున్న లింగయ్య,దున్న మనీషా ప్రదీప్,పోలే బోయిన విజయ నాగరాజు,మామిడి



రామకృష్ణ,గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, బాణాల నాగరాజు,ఆదిమల్ల సురేష్ కుమార్,గుండు విజయ రామారావు, కాసాని శివకృష్ణ, హైమద్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు లావూరి బాలాజీ, దున్నా వెంకటేశ్వర్లు,ప్రొఫెసర్ డాక్టర్ పేరెల్లి కోటి,మాజీ సర్పంచులు దున్నా సుధాకర్,పాత కోట్ల నాగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ కొరట శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బోనగిరి ఉపేందర్,షేక్ జలీల్, బీఎస్పీ నాయకులు మాతంగి ఏసుబాబు,సీనియర్ పాత్రికేయులు మొలుగూరి గోపి, నిర్వాహకులు దున్న అభిమన్యు,పందిటి నవీన్ కుమార్,టిడిపి నాయకులు భూరుగడ్డ థామస్, దేవరంగుల వీరన్న,ఎమ్మార్పీఎస్ నాయకులు దున్న అర్జున్, గంటేపంగు నాగార్జున,దున్న ప్రమోద్,గంటేపంగు నాగరాజు,దున్నా వంశీ, దున్నా రాజా,ఎంఎస్ఎఫ్ నాయకులు వేపూరి రిక్కి,ఎంవీఎఫ్ నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# శాతవాహన విశ్వవిద్యాలయంలో ఘనంగా మహనీయుల జన్మదిన వేడుకలు

**విద్య, చైతన్యం, సామాజిక న్యాయం కొరకు పోరాడాలి- ఆచార్య ఉమేశ్**

**ఆర్థిక సామాజిక అసమాన తలను రూపుమాపడానికి ప్రయత్నం చేయాలి -ఆచార్య కృష్ణయ్య**

**మహనీయుల త్యాగాలను స్మరించుకొని ముందుకు సాగాలి -ఆచార్య సత్యనారాయణ**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 14 :**
నగరంలోని శాతవాహన విశ్వవిద్యాలయ లైబ్రరీ ఆడిటోరియంలో మహనీయుల జయంతుల ఉత్సవాలను పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే,సావిత్రిబాయి, కొమరం భీమ్ జన్మదిన వేడుకలను వారి చిత్రపటాలకు పూలదండలతో సత్కరిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో మహనీయులంతా జన్మించారని వీరి జన్మదినాలను జరుపుకోవడంతో పాటు దేశంలో కుల, మత,జాతి, వర్గ, విభేదాలను రూపుమాపడానికి అవకాశం కలుగుతుందని తెలియజేశారు. ముఖ్యఅతిథి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల నుండి వచ్చిన వీరంతా మహనీయులు కావడానికి ఎన్నో రకమైన ప్రయాసలు కష్టాలు,అడ్డంకులు ఎదుర్కొన్నారని అలాంటి పరిస్థితులు తర్వాతి తరం వారికి రావద్దని కఠోరంగా శ్రమించి సంస్కరణలను తీసుకువచ్చారని వారి బాటలో నడిచి మహనీయుల ఆశయాలను సజీవంగా ఉంచడానికి ప్రయత్నం చేయాలని మహనీయులంతా స్వేచ్ఛ, సమానత్వం,విద్య,చైతన్యం, సామాజిక న్యాయం కోసం తమ జీవితాలను అంకితం చేశారని వీరిని మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని తెలియజేసారు. మరొక ముఖ్యఅతిథి, కీలక ఉపన్యాసకులుగా వచ్చేసిన ఆచార్య కృష్ణయ్య డిన్ ఇంజనీరింగ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అనగారిన వర్గాల హక్కుల కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని దాని కొరకే భారత రాజ్యాంగాన్ని రాసారని,ఆయన దార్శనికతకు మనమందరం అలవాటు చేసుకోవాలని వారి త్యాగాలు మనకు ఆదర్శమని వారి కలలను సాకారం చేయడానికి కలసికట్టుగా ముందుకు సాగాలని తెలియజేశారు.ప్రత్యేక అతిథిగా విచ్చేసిన చరిత్ర ఆచార్యులు పరిశోధకులు ఆచార్య అడపా సత్యనారాయణ మాట్లాడుతూ మహనీయులలో జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే పాత్ర ఎంతో ఉందని వారు సమసమాజ నిర్మాణానికి విద్య ముఖ్యమని, అసమానతలను రూపుమాపడానికి సమానత్వాన్ని తీసుకురావడానికి జ్ఞానాన్ని సంపాదించడానికి విద్య చాలా అవసరమని తెలియజేస్తూ మొదటి ఉపాధ్యాయులైనారని వారి జీవితాలను ఆశయంగా తీసుకొని పని చేయడమే మన ప్రధాన కర్తవ్యం అని పిలుపునిచ్చారు. ఓఎస్డి టు విసి డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ మహనీయుల జన్మదినాలను జరుపుకోవడంతో వారు సమాజానికి కృషిని గుర్తించాలని లైబ్రరీ ఆడిటోరియానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం చాలా ఆనందకరమని అన్నారు. జయంతి ఉత్సవాల పంచాలకులు డా.పద్మావతి మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలను మహనీయులు తమ పోరాటంతో మార్పులు తీసుకురావడానికి ప్రయత్నం చేశారని వారి జీవితాలను మార్గదర్శనం చేసుకోవడమే మనం వారికి ఇచ్చే అసలైన నివాళులన్నారు. బీసీ సెల్ సంచాలకులు డా.సరసిజ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ పూలే, అంబేద్కర్లు ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడానికి కృషి చేశారని కొమరం భీమ్ గిరిజనుల హక్కుల కొరకు పోరాటం చేశారని సావిత్రిబాయి స్త్రీల చదువు కొరకు తన జీవితాన్ని ధారపోసారని ఇలాంటి వారి స్ఫూర్తితో మన ముందుకు వెళ్లాలని తెలియజేస్తూ తాను రచించిన పుస్తకాన్ని విడుదల చేసారు. మహనీయుల జయంతులను పురస్కరించుకొని వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయగా విద్యార్థులు క్రీడా పోటీలను నిర్వహించుకున్నారు. ఉదయం ఏడు గంటలకు జయంతోత్సవాలను పురస్కరించుకొని 2కే రన్ ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభం చేశారు .అలాగే విద్యార్థులు ఆరోగ్య , రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. ఈ మనోహర్, డా. శ్రీరంగప్రసాద్ పరీక్షల నియంత్రణ అధికారి డా. సురేష్ కుమార్, డా. శ్రీవాణి, డా. హుమేరా, డా. మనోజ్, డా.విజయప్రకాష్, డా.తిరుపతి, డా.నరేష్ డా.లక్ష్మీనారాయణ, డా. కిరణ్, డా. జోసెఫ్, డా. రవి, శ్రీ విద్య, అధ్యాపకేతర బృందం భీమయ్య, చంద్రశేఖర్,కూతడి శ్రీను, సంధ్య,రాజేశ్వరి,గంగా చారి, సంతోష్, జ్ఞానేశ్వర్, విద్యార్థులు శివ దీపక్ మహేష్ రాకేష్ సాత్విక్ విశ్వవిద్యాలయంలోని వాణిజ్య, సైన్స్, న్యాయ, ఆర్ట్స్ కళాశాల విద్యార్థి విద్యార్థులు పాల్గొని మహనీయుల జయంతులను విజయవంతం చేశారు.

## అంబేద్కర్ విగ్రహనికి పూల మాలవేసి నివాళు లర్పించిన సర్పంచ్ మ్యాకల స్వర్ణలత



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 14**

కోహెడ మండలం, తీగలకుంటపల్లి గ్రామంలో కులమత రహిత ఆధునిక భారతదేశం కోసం జీవితకాలం పోరాటం చేసిన రాజ్యాంగ నిర్మాత మహనీయులు భారతరత్న డాక్టర్ , బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన సర్పంచ్ మ్యాకల స్వర్ణలత – సురేందర్ రెడ్డి తీగలకుంటపల్లి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు యాటల మహేందర్. ఉప సర్పంచ్ రాగుల మహేష్, కార్యదర్శి గౌతమ్, వార్డ్ సభ్యులు జాలిగాం మనీషా, సంపత్ దయ్యాల, స్వప్న, మహేందర్ పెరుగు, సంజీవ రెడ్డి, రేవోజు శంకర్, యటల మహేందర్, నక్క పరమేశ్వర్ రెడ్డి, మహిళ సంఘం సిఎ శనగరం పద్మ, అంగన్వాడి టీచర్ దనాబోయన సమ్మవ్వ, కరోబార్ మెట్టు వెంకట్ రెడ్డి, ఆశ వర్కర్స్ పుష్ప, రేవోజు లావణ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,




**చిలుకూరు ఏప్రిల్ 14 (మీడియా టుడే)–:**
అంటరానితనం,వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి..అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత..భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా గారికి ఘన నివాళి.. ఈ కార్యక్రమం లో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ చిలుకూరు మండల ఎంఈఓ నర్సిరెడ్డి సర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దేల శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ చిలుకూరు మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాంపాటి రంజిత్ మాదిగ ఎంజేఫ్ మండల అధ్యక్షులు కందుకూరి కృష్ణమూర్తి,వార్డ్ మెంబెర్ కాటూరి అంకుల్, అల్లి ఉపేందర్, మాజీ వార్డ్ మెంబెర్ సిద్దేల పిచ్చయ్య,సిద్దేల రాములు,ముదిగొండ సురేష్ మల్లేపంగు శోభన్, అశోక్,ఉపేందర్,కందుకూరి వంశీ,సన్నీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం నిర్దేశిత హక్కుల రక్షణ కోసం ఐక్యంగా పోరాడుదాం

**-అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ నేతల పిలుపు**

**మీడియా టుడే**




**ఖమ్మం ప్రతినిధి :** సామాజిక సమానత్వం కోరుతూ,నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం భరతమాత ముద్దుబిడ్డ, భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ మహానీయుడు భారత రాజ్యాంగం ద్వారా కార్మిక వర్గానికి కల్పించిన హక్కుల రక్షణ కోసం ఐక్యంగా కలిసి పోరాడుదామని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఖమ్మం రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు,డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య లు పిలుపునిచ్చారు .భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఉదయం సిహెచ్.వి రామయ్య స్మారక భవనం వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం డిపో కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గుర్రం రామారావు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఏర్పాటు అయింది.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మాధవరావు,రోశయ్య లు ప్రసంగిస్తూ అనేకఅవమానాలు అసమానతలు తన జీవిత కాలంలో ఎదుర్కొన్న బి.ఆర్ అంబేద్కర్ స్వాతంత్ర భారతదేశానికి అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. అందులో కార్మిక వర్గానికి అనేక సౌకర్యాలు, హక్కులు కల్పించారని పేర్కొన్నారు.అయితే నేడు రాజ్యాంగంలో నిర్దేశించిన హక్కులు,సౌకర్యాలు కాలరాయ పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పెట్టుబడిదారులకు, యజమానులకు అనుకూలంగా విధానాలు రూపొందిస్తున్న నేటి కాలంలో కార్మిక వర్గం రాజ్యాంగం నిర్దేశిత హక్కుల రక్షణ కోసం మరింత ఐక్యంగా పోరాడాలనిబిఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా హక్కుల రక్షణ కోసం ఐక్య పోరాటాలే కార్మికులకు శరణ్యమని పేర్కొన్నారు.సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా,హక్కుల రక్షణ కోసం పోరాడటమే అంబేద్కర్ మహాశయునికి మనము ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు.అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ అంబేద్కర్ చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించిన ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు రీజినల్ మహిళా కన్వీనింగ్ కమిటీ నాయకురాలు డి.సరిత డిపో నాయకురాలు ఎస్.రామలక్ష్మి,డిపో కమిటీ కోశాధికారి గడ్డం అయోధ్య,నాయకులు బుగ్గవీటి లింగమూర్తి,షేక్ మౌలానా,దస్తగిరి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఆకుతోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**మందమర్రి / మీడియా టుడే ,ఏప్రిల్ 14 2026:**
మందమర్రి ఏరియాలోని సింగరేణి గ్రీన్ పార్క్‌లో భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ , కర్మాగారాల శాఖ మంత్రి శ్రీ జి. వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. అనంతరం ఆయన పతాకాన్ని ఆవిష్కరించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణతో కలసి గ్రీన్ పార్క్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కటింగ్ చేశారు .ఈ సందర్భంగా సీనియర్ హిందీ పండిట్ జామి ప్రసాద్ రావు రాసిన పుస్తకాన్ని ఆయన రచించగా, డి.జి.ఎం (ఐ ఈ) కె. కిరణ్ కుమార్ సంగీతం అందించిన 'అంబేద్కర్ థీమ్ సాంగ్'ను ఆవిష్కరించారు. కమ్యూనికేషన్ సెల్ బృందం ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని కొనియాడారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొత్త బొగ్గు గనుల ఏర్పాటు ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. సింగరేణిని మరింత లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సింగరేణి అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. గుర్తింపు యూనియన్ ఏఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణే తమ ధ్యేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ.భాస్కర్ ఐపీఎస్,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఎస్.ఓ టు జి.ఎం శ్రీ జి.ఎల్. ప్రసాద్ (కన్వీనర్), డి.జి.ఎం (పర్సనల్) సిహెచ్.అశోక్ (అధ్యక్షుడు), ఎస్. రమేష్ (సి ఎం ఓ ఏ ఐ ప్రెసిడెంట్), శ్రీ ఎస్. సురేష్ ఎస్. శ్రీధర్ , ఎ. చంద్రమౌళి ఎంప్లాయీస్ లైజన్ ఆఫీసర్జి. బాబు దాసరి సుదర్శన్ ,కె. హరి రామకృష్ణ టి.తారాచంద్ , బానోత్ తిరుపతి , మహ్మద్ ముస్తఫా ,పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 14 (మీడియా టుడే):**
మన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీలు, దళిత సంఘాలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాజీవ్ భవన్ నందు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్ని కుల సంఘాల, రాజకీయ పార్టీల నాయకులతో కలిసి రాజీవ్ చౌక్ నుండి బస్టాండ్ నందు గల అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు, సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో న్యాయ భోజ్ – సహ పంక్తి భోజనాలు చేసారు. బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత బ్లెడ్ బ్యాంక్ ప్రారంభించి దాతలు రక్త దానం చేసారు. అనంతరం ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం వేసవి కాలం వరకు కొనసాగుతుందని తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వారికి మీ అందరితో కలిసి ఇలా ఘనంగా నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగం వల్లే నేడు మనమందరం సమాన హక్కులతో జీవిస్తున్నాము, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడటంలో ముందుంటుందని, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదనీ అన్నారు. ఆయన బాటలోనే నడుస్తూ, ప్రజా ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని, చదువుకో, వ్యవస్థీకృతం అవ్వు, పోరాడు అన్న బాబాసాహెబ్ పిలుపును మన యువత ఆదర్శంగా తీసుకోవాలనీ, పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి. అందులో భాగంగా ప్రజా ప్రభుత్వం రాష్టంలో విద్యకు పెద్ద పీఠ వేస్తుందని అన్నారు. ప్రజా పాలనలో భాగంగా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, ఇతర సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి చేరేలా మా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. ఆయన ఆశయ సాధనలో మనమందరం భాగస్వాములం అవుదామని పిలుపునిచ్చారు. ఇలాగే మన మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో కూడా కుల, రాజకీయ పార్టీలకి అతీతంగా అందరం ఐకమత్యం తో భాగస్వాములు అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మిర్యాలగూడ నియోజకవర్గ అన్ని కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

### సంగారెడ్డి జిల్లా,పటాన్‌చెరులోని ఇంద్రేశం గ్రామం (ఇంద్రేశం మున్సిపాలిటీ)

## RK నగర్1 కాలని సెంటర్ లో అంబేద్కర్135 వ జయంతి వేడుకలు ఘనంగా



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 14:**
ఈ కార్యక్రమంలో కాలని వాసులు,సొసైటీ మెంబెర్స్,కోర్ కమిటీ మెంబెర్స్ మరియు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. అదేవిదంగా ప్రతి ఒక్కరూ వారి వారి సందేశములను ఇవ్వడం జరిగింది. అంబేద్కర్ గారి ఆశయాలను మార్గదర్శకాలను,అతని గొప్పతనాన్ని తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమం లో =ఖ 1 కాలని ప్రెసిడెంట్ నర్రా సత్యనారాయణ గారు అంబేద్కర్ గారకి పూలమాల వేసి కార్యక్రమం ను ప్రారంభించడం జరిగింది, వైస్ ప్రెసిడెంట్ బుచ్చయ్య గారు, సెక్రటరీ దామోదర్ రెడ్డి గారు, జాయింట్ సెక్రటరీ సెంట్రింగ్ సంజీవ్ గారు, వడ్ల నాగరాజు చారి గారు, ట్రెజరర్ ఐ .శ్రీనివాస్ గారు, ప్రసాద్ గారు,ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ గారు, రాఘవ రెడ్డి గారు,మెంబెర్స్ మల్లికార్జున్ గారు,రామకృష్ణ గారు,నర్సింగ్ రావు గారు, విజయ్ గారు ,సంజీవ్ గారు, బాలచారి గారు,కోర్ కమిటీ సభ్యులు నర్సింగ్ రావు గారు,రాజన్నగారు,ఫాస్టర్ ఇమానియల్ గారు, కాలని వసూలు మహేష్ గారు లక్ష్మణ్ గార్లు ఇతరులు పాల్గొన్నారు.కార్యక్రమం ముగిసినతరువాత స్వీట్ లు పంచడం జరిగింది.ఇలాంటి కార్యక్రమం లను మున్ముందు ఇంకా ఘనంగా జరుపుకునేందుకు అందరి సహకారం ఉండాలని,భవిష్యత్ లో కూడా ఇలాంటి కార్యక్రమాలకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని సభ్యులు కార్యక్రమం లో కోరడం జరిగింది.

## అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 14**
చిన్నంబావి మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు కేతపాగ సుధాకర్, పెరుమాళ్ళ శ్రీనివాస్.భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ కొందరు వాడు కాదని, దేశంలో ప్రతి ఒక్కరికి ఆరాధ్యుడు అని చిన్నంబావి మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు కేతపాగ సుధాకర్, పెరుమాళ్ళ శ్రీనివాస్ అన్నారు.అంబేద్కర్135వ జయంతి నీ పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళ్ళు అర్పించి,విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.అనంతరం సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..దేశంలో సబండ వర్గాలకు దిక్సూచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన రాజ్యాంగ రచనతోనే అన్ని వర్గాలకు హక్కులు కల్పించడం జరిగిందనీ, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా అంబేద్కర్ ను అందరివాడుగా భావించాలని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు.బీసీ సమాజం చైతన్యం కావాలని పిలుపునిచ్చారు.మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గత 20 ఏళ్లుగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, మండలంలో బీసీ, ఎస్టీ, మైనారిటీ, దళితుల (మాల, మాదిగ)ఐక్యత కోసం కృషి చేస్తున్నామని దళిత వర్గాలకు జరిగే అన్యాయాన్ని ప్రశ్నిస్తూ...తెలంగాణ పోరాటం, సామాజిక పోరాటాలు చేయడం జరిగింది అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానంద పాఠశాల ప్రిన్సిపల్ లింగస్వామి, బీసీ నాయకులు లక్ష్మోజి, ఆనంద్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ యాదవ్, బీఎస్పీ నాయకులు మునిస్వామి, దళిత నాయకులు రామకృష్ణ, సంపంగి మద్దిలేటి,వెల్టూరు మద్దిలేటి, కురుమయ్య, పానుగంటి నరసింహ,బాల వెంకట్, కిరణ్, వెంకటస్వామి, తగరం నరసింహ, నాగరాజు, వివేకానంద పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుడు సల్లూరిదేవసహాయం

**నేలకొండపల్లి ఏప్రిల్ 14 మీడియా టుడే**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని. తెలంగాణ ఉద్యమకారుడు. ఖమ్మం జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షుడు సల్లూరి దేవసహాయం. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆయన చిన్నతనంలో ఎన్నో కష్టాలను అనుభవించారని ఆయన చెప్పారు. కొంతమంది అంబేద్కర్ మాల మాదిగలకే న్యాయం చేశారని అంటుంటారని అది నిజం కాదని. ఆయన అందరికీ న్యాయం చేశారని దేవసహాయం పేర్కొన్నారు. చిన్నతనంలో ఆయన్ని బడి లోపలికి కూడా రానివ్వలేదని ఎంతో వివక్షతని ఎదుర్కొన్నాడని. ఆయన పట్టుదలతో చదువుకొని ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారని. ప్రస్తుతం భారతదేశంలో మనం అనుభవిస్తున్న చట్టాలను అంబేద్కర్ రచించిన వేని ఆయన చెప్పారు.

## ధాన్యం కొనుగోడు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**అనాసాగరం గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు**



నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామంలో డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని అమ్ముకొని మద్దతు ధరను పొందాలని ఆయన చెప్పారు. దళారులను నమ్మి వారికి ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు జోగుపర్తి గోవిందరావు. గొడవర్తి శ్రీనివాసరావు. నేలకొండపల్లి సొసైటీ మాజీ డైరెక్టర్ లు నున్న అనిల్. జోగుపర్తి వెంకయ్య. పాపినేని వెంకటేశ్వర్లు ( బాబు) తుమ్మలపల్లి అప్పారావు. నోముల పుల్లారావు. గడిపూడి వెంకటేశ్వర్లు. (సాములు) తుమ్మలపల్లి వెంకటనారాయణ. దామాల రామదాసు.గొడవర్తి సత్యనారాయణ. ఊటుకూరి ప్రభాకర్. అనాసాగరం ఫీల్డ్ అసిస్టెంట్ బోడ్డు పుల్లారావు. ఊటుకూరిప్రసాద్ .రమేష్.తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**మీడియా టుడే మధిర:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ 135వ జయంతి వేడుకలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని పెగళ్ళ పాడు గ్రామ స్థానిక సర్పంచి కాకర్ల ముడీ అనిల్ అధ్యక్షతన మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన సీఐ మధు,ఎర్రుపాలెం ఎస్సై ఎం రమేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సగ్గుర్తి వెంకటనారాయణ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అతిథులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మార్గ నిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం సిఐ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ గ్రామ సర్పంచులు గ్రామ పాలక వర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంఆర్పిఎస్ నాయకులు, యూత్ సభ్యులు, స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ సభ్యులు, ముస్లిం మైనార్టీ సభ్యులు, పార్టీలకతీతంగా తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలు ఆచరించాలి

**ఎంపీ ఈటల రాజేందర్**



**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (ఏప్రిల్,14):**
డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కీసరలోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లాలోని అనేక చోట్ల మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి గొప్పదని పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 14 (మీడియా టుడే):**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని రెడ్డి కాలనీలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ బైక్ ర్యాలీ, పార్టీ కార్యాలయం నుండి వందలాది మంది కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జై భీమ్.. జై భారత్.. జై తెలంగాణ నినాదాలతో మిర్యాలగూడ వీధులు మారుమోగాయి. తదుపరి సాగర్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం చర్చి రోడ్డు,



ఆర్‌డబి గెస్ట్ హౌస్ దగ్గర గల వారి అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, నాయకులు నల్లమోతు సిద్ధార్థ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. కుల రహిత సమాజం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. బాబాసాహెబ్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా అంబేడ్కర్ జయంతోత్సవం

**అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి దిక్సూచి - జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్**

**మణుగూరు,ఏప్రిల్ 14 (మీడియా టుడే):**
భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డా. బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ 135వ జయంతోత్సవాన్ని సింగరేణి ఆధ్వర్యంలో...ఎస్ఓ టు జిఎం శ్రీనివాస చారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.అతిథులు, ఆహ్వానితులు,ఎస్సి ఉ ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి గజమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్,ముందుగా అందరికీ 135వ అంబేద్కర్ జయంతోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాట్లాడుతూ,ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయవేత్త, సంఘ సంస్కర్తగా విశిష్ట స్థానం పొందారని పేర్కొన్నారు.అంబేద్కర్ కేవలం ఒక వర్గానికే చెందిన వారు కాకుండా, సమస్త భారత ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని అన్నారు.దూరదృష్టితో రచించిన భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకంగా నిలుస్తూ ఆయన మేధస్సుకు నిదర్శనమని తెలిపారు.సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు కలగాలని, విద్య, వైద్యం, ఆర్థిక, సామాజిక ,రాజకీయ రంగాలలో అణగారిన వర్గాలు అభివృద్ధి చెందాలని అంబేద్కర్ ఆశించిన లక్ష్యాలను సాధించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ జయంతి వేడుకలకు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి 1 లక్ష ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు.అనంతరం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను శాలువాలు,పూలమాలలు మరియు బహుమతులతో ఘనంగా సత్కరించారు. అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిరోజు శుభ్రం చేస్తూ పుష్పాంజలి ఘటిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.ఓసి-2 పవర్ సెక్షన్‌లో పనిచేస్తున్న నోముల నాగరాజు -- అశ్విని దంపతుల కుమారుడు చిన్నారి జితేంద్ర అంబేడ్కర్ పై ఆలపించిన గానం సభికులను ఆకట్టుకుంది.



చిన్నారిని, తల్లిదండ్రులను అధికారులు అభినందించారు.సింగరేణి పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, ప్రాజెక్ట్ అధికారులు రమేశ్, వేణు మాధవ్, ఈ.ఎల్. శ్రీనివాస్, డిజిఎం (పర్సనల్) ఉ అధికార ప్రతినిధి యస్. రమేష్, డీజియం (సివిల్) జి. శివ ప్రసాద్, వై. రాంగోపాల్ (బ్రాంచ్ సెక్రటరీ -ఏఐటీయూసీ), వి. కృష్ణం రాజు (వైస్ ప్రెసిడెంట్ - ఐ ఎన్ టి యు సి),మధన్ నాయక్ (జనరల్ సెక్రటరీ, సీఎంఓఏఐ, మణుగూరు బ్రాంచ్),ఏరియా సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్, ఎస్సీ లైజన్ ఆఫీసర్ ఎం. నరసింహరావు, ఎస్టీ లైజన్ ఆఫీసర్ ఈ. సతీష్ కుమార్, ఎస్సీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్లు ఎస్. కుమారస్వామి, మేకల ఈశ్వర్, ఎస్టీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వద్దే అప్పారావు, ఎస్టీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పద్దం శ్రీనివాస్, బీసీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జంపాల శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, డి. నరేష్, ఎస్. చంద్రకిరణ్, వంశీకృష్ణ సూపర్వైజర్లు, ట్రేడ్ యూనియన్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చూపిన మార్గంలో నడిస్తేనే సమసమాజం సాధ్యం

**అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి - రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని పిలుపు**

**ఉప్పల్‌లో జిల్లా స్థాయిలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**



**మీడియా టుడే/మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 14):**
దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాల వారికి హక్కులు కల్పించి సార్వభౌమా ధికారాన్ని దక్కించేందుకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొం దించిన శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కొనియాడారు. మంగళవారం ఉప్పల్‌లో జిల్లా స్థాయిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్, రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యుడు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూఅంబేద్కర్ విగ్రహాలను స్థాపించడం మాత్రమే కాకుండా ఆయన రూపొందించిన రాజ్యాంగంలోని విలువలను ఆచరణలో అమలు చేయాలని సూచించారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ల ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమైందని, బడుగు బలహీన వర్గాల వారు కూడా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో ఉన్నత స్థానాలకు ఎదిగారని తెలిపారు.కుల, మత భేదాలను నిర్మూలించి సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం సంఘాల నాయకుల బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో టి.ఎస్.ఎస్ కళాకారులు ఆలపించిన అంబేద్కర్ గేయాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహక చెక్కులను అదనపు కలెక్టర్ అందజేశారు. దళితుల అభ్యున్నతికి కృషి చేసిన వారికి "దళిత రత్న" అవార్డులను ఎమ్మెల్యే ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీవో రాజేష్ కుమార్, ఏసీపీ వెంకట్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మార్వో పూల్ సింగ్, డీఆర్‌డీఓ సాంబశివరావు, ఎల్డీఎం శివప్రసాద్, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి పద్మజా, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి దోస్త్ అడ్మిషన్లకు రిజిస్ట్రేషన్ ప్రారంభం

**నేలకొండపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి**

**నేలకొండపల్లి ఏప్రిల్14 మీడియా టుడే**
ఇంటర్ తర్వాత డిగ్రీలో ప్రవేశానికి విద్యార్థుల సౌకర్యార్థం దోస్త్(డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్-తెలంగాణ) ఆన్లైన్ విధానంలో దరఖాస్తు ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానుందని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడారు. 2026-27 విద్యాసంవత్సరం ప్రవేశాలకు గాను దోస్త్ నోటిఫికేషన్ ను ఉన్నత విద్యా మండలి విడుదల చేసిన విషయం తెలిసిందే అన్నారు. ఇంటర్మీడియట్ పాసైన నేలకొండపల్లి, పరిసర గ్రామాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరానికి మన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంచుకొని అడ్మిషన్లు పొందాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన స్థానిక విద్యార్థులను మన కళాశాలలో చేర్పించాలన్నారు.2008 లో ఏర్పాటు చేయబడిన నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఏకైక మోడల్ డిగ్రీ కళాశాలగా ఉందన్నారు. నేలకొండపల్లి పరిసర గ్రామాల నిరుపేద విద్యార్థుల కోసం పది ఎకరాల విస్తీర్ణంలో 12 కోట్ల రూపాయల రూసా నిధులతో పక్కా భవనం నిర్మించినట్లు తెలిపారు. కళాశాలలో అధునాతన కంప్యూటర్ ల్యాబులు, విశాలమైన క్రీడా మైదానం, గ్రంథాలయం, సైన్స్ విద్యార్థులకు అత్యాధునిక ప్రయోగశాలలు, జిమ్ సౌకర్యం ఉందన్నారు. కళాశాల ఆవరణలోనే బాల బాలికలకు వేరు వేరుగా ఉచిత హాస్టల్ వసతి గృహాలున్నాయన్నారు. విద్యార్థులకు టాస్క్ ద్వారా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కళాశాల ప్రత్యేకతలుగా చెప్పవచ్చు అన్నారు. విద్యార్థులు స్మార్ట్ ఫోన్ ద్వారా నేరుగా



డిగ్రీలో ప్రవేశానికి వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని. అలా కుదరని పక్షంలో తల్లిదండ్రుల ఫోన్లకు ఆధార్ అనుసంధానం చేసి ప్రక్రియ కొనసాగించే అవకాశం కల్పించారన్నారు. వివరాలతో ప్రీ రిజిస్ట్రేషన్ చేసుకుని దోస్త్ ఐడీ పొందాలని చెప్పారు. రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన తర్వాత పిన్ నంబరు వస్తుందని. అడ్మిషన్ ప్రక్రియ ముగిసే వరకు ఈ పిన్ నంబరును భద్రపర్చుకోవాలని తెలిపారు. దోస్త్ ఐడీ, పిన్ నంబర్ తో కళాశాల, కోర్సులను ఎంచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆధార్ మొబైల్ నంబర్ తో అనుసంధానమైతే మొబైల్ ఓటీపీ ద్వారా నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ ఏడాది కూడా డిగ్రీ కోర్సుల్లో సీట్లను మూడు విడతల్లో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. మొదటి విడత రిజిస్ట్రేషన్ బుధవారం నుంచి ప్రారంభమవుతుందన్నారు. విద్యార్థులు రూ. 200 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వచ్చే నెల 14న మొదటి విడత సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. రెండు, మూడో విడత రిజిస్ట్రేషన్ చేసుకునే వారు రూ.400 ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మూడు విడతల్లో సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 20 నుంచి 27 వరకు కాలేజీల్లో నేరుగా రిపోర్ట్ చేయాల్సి ఉంటుందన్నారు. జూన్ 29, 30న కాలేజీల్లో విద్యార్థులకు ఓరియంటేషన్లు నిర్వహిస్తారని. డిగ్రీ మొదటి సెమిస్టర్ క్లాసులు జూలై 1 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో చేరబోవు విద్యార్థినీ విద్యార్థులకు కళాశాలలోనే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సేవాలాల్ సేన ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి.



**మణుగూరు,ఏప్రిల్ 14 (మీడియా టుడే):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మణుగూరు మండలంలోని అంబేద్కర్ సెంటర్‌లో సేవాలాల్ సేన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ దేశానికి సమానత్వం, సామాజిక న్యాయం అందించిన మహానేత అని నాయకులు కొనియాడారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడ్ రత్నం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర నిర్మల, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు ఇస్లావత్ కోటియ, మండల అధ్యక్షులు గూగులోత్ రవి నాయక్, మహిళా అధ్యక్షురాలు ఇస్లావత్ ద్వాలి, మహిళా ఉపాధ్యక్షురాలు గూగులోత్ కవిత, సేవాలాల్ సేన సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే మహిళా రిజర్వేషన్లు అమలు

### -కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 14 :**
కరీంనగర్ యం పి , కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహిళా బిల్లుకు మద్దతివ్వాలని కోరారు. అణగారిన వర్గాల వెలుగు రేఖ అంబేద్కర్ అని, అంబేద్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. నిత్యం స్మరించాల్సిన మహనీయుడు బాబాసాహెబ్అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బీజేపీ ఎనలేని కృషి చేస్తోందని మంత్రి అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి సందేశం ఇస్తూ మహిళలకు సమానత్వ హక్కు కోసం పోరాడిన మహనీయుడని, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టబోతోందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ బిల్లుకు మద్దతు తెలపాలని కోరారు. ఈరోజు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల ప్రజల వెలుగు రేఖ: అంటరానితనాన్ని పాతాళానికి తొక్కి కుల రక్కసిని కూకటివేళ్లతో పెకలించేందుకు తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మేధావి. భారత ప్రజాస్వామ్యానికి దిక్సూచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్. అణగారినవర్గాల ఆత్మగౌరవ సూచిక అంబేద్కర్ అంటూ ఐక్యరాజ్యసమితి ప్రశంసించిందంటే అంబేద్కర్ ఎంత గొప్పవాడో అర్థం చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ నిత్యం స్మరించుకోవాల్సిన మహనీయుడు అంబేద్కర్. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. అత్యంత నిరుపేద కుటుంబంలో పుట్టి కిరోసిన్ దీపాల వెలుగుల్లో కష్టపడి చదువుకుని ప్రపంచమే గర్వించే స్థాయిలో గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మేధావి అంబేద్కర్. మన పొరుగు దేశాలతోసహా ప్రపంచంలోని ఎన్నో దేశాల్లో ప్రజాస్వామ్యానికి భంగం కలుగుతూ రాచరిక పాలన కొనసాగుతున్న పరిస్థితుల్లో, 140 కోట్ల భారత్ నేడు అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా వర్ధిల్లుతుందంటే అది అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగమే. స్త్రీ సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు. అంబేద్కర్ స్ఫూర్తితోనే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని నరేంద్రమోదీ ప్రభుత్వం నిర్ణయించింది. పార్లమెంట్ లో ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా ఈ బిల్లుకు మద్దతివ్వాలని కోరుతున్నానని చెప్పారు.

## భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 14 (మీడియా టుడే):**
భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భశీగా పూల మాల వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వారి కృషితో దేశంలో అంత్యోదయ పలాలను అందుకొని ఉన్నతస్థాయికి ఎదిగినారు. భవిష్యత్తు లో దేశ ప్రధాని నరేంద్ర మోదీ కూడా వారి స్ఫూర్తి తో దేశాభివృద్ధికి పాటుపడుచున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కన్మంతరెడ్డి అశోక్, రేపాల పురుషోత్తం, బంటు సైదులు, చిలుకూరి శ్యామ్, పట్టణ ప్రధాన కార్యదర్శి భాషిపాక శంకర్, ఐల శ్రీను, మేడి నవీన్, మోదుగ అశోక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా

## చిత్రపటానికి పూలమాలలు వేసిన వార్డెన్ రవీందర్ రెడ్డి



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 14**
చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ పభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరించుకొని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ –భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రముఖుడైన అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 న మధ్యప్రదేశ్ లోని మహు అనే గ్రామంలో రాంజీ మాలోజి సక్పాల్,భీమాబాయి అనే పుణ్య దంపతులకు చివరి సంతానంగా జన్మించారు. ఆయన ఒకవైపు అంటరానితనం,సామాజిక వివక్షతను ఎదురుకుంటూనే కొలంబియా యూనివర్సిటీ,లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి డాక్టర్ పట్టాలు పొందారు. సమాజంలో అనాదిగా పాతుకుపోయిన అంటరానితనం,కుల నిర్మూలన కోసం “బహిస్కృత హితకారిణి”సభ 1924 లో స్థాపించి,దళితుల హక్కుల కోసం ముక్నాయక్ అనే పత్రిక స్థాపించి దళితులలో చైతన్యం నింపారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీకి ప్రెసిడెంట్ అయ్యి భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. అంబేద్కరిజం అనేది కేవలం ఒక సిద్ధాంతం మాత్రమే కాదు. అది జీవన మార్గం. నిరంతరం సాగే ప్రయాణం. చదువు,తెలుసుకో, చైతన్యులు కండి,అవసరం అయితే నిలదీయి,సమీకరించు అని ఆయన చెప్పిన పదాల వెనుక లోతయిన తాత్విక అర్థంఉంది. చివరిదశలో 1956 లో బౌద్ధమతం స్వీకరించి,అదే సంవత్సరం డిసెంబర్ 6 న ఢిల్లీలో మరణించారు. అంటరానితనం అనేది ఇప్పటికి మనం అక్కడక్కడ చూస్తూనే ఉన్నామంటే ఆ కాలంలో ఎలా ఉందేదో ఊహించుకోవచ్చు. అలాంటి కుల వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన అయన జయంతిని “సమానత్వ దినోత్సవం’గా కూడా జరుపుకుంటారు అన్నారు. అనంతరం హాస్టల్ విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి,విద్యార్థులు,దళిత ప్రజలు,నాయకులు,వర్కర్స్ నరేష్,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల కాంగ్రెస్‌లో ముదిరిన వర్గ పోరు

**సీనియర్ నేతలు-వలస నేతల మధ్య పదవుల పందెం**

**సీనియర్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి-ముఖ్యమంత్రి రేవంత్ ను కలవనున్న సీనియర్ నేతలు**

**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 14**
గత 40 సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని కష్ట కాలంలో పార్టీని నిలబెట్టిన తమను కాదని నిన్నగాక మొన్న ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పార్టీలో ప్రాధాన్యం ఏమిటని..? నామినేటెడ్ పోస్టుల విషయంలో కూడా మాకు అన్యాయం జరుగుతుందని తెలుగుదేశం, బి ఆర్ ఎస్ ప్రభుత్వాల హయాంలో కూడా పార్టీని అంటిపెట్టుకొని పార్టీ తరఫున పోరాడినందుకు మాకు అధిష్టానం ఇచ్చే గౌరవం ఇదేనా..? అంటూ గత నాలుగు దశాబ్దాలుగా పార్టీకి సేవలు అందిస్తున్న సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు దాదాపు 80 మంది వరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గజంగి నందయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తమ గోడు వెళ్ళబోసుకొని న్యాయం చేయాలని కోరేందుకు హైదరాబాద్ బయలుదేరారు. నిన్నగాక మొన్న వచ్చిన వారికి పార్టీ పదవుల..? అంతకాలం పార్టీని నమ్ముకొని కష్టపడి నిలబెట్టిన మాకు ఫంగనామాల అని సీనియర్ నాయకులు వాపోతున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిష్టానం , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు న్యాయం



చేస్తాడన్న నమ్మకం ఉందని ఆశ భావం వ్యక్తం చేశారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలవడానికి వెళ్ళిన వారిలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గజంగి నందయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, సీనియర్ నాయకులు బింగి రవి, ముఖేష్ కన్నా, చాంద్ పాషా తదితరులు ఉన్నారు..

## డా .బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనతో దేశాభివృద్ధి సాధ్యం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 14, 2026:**
రాజ్యాంగ నిర్మాత, సమానత్వ సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన తో దేశాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐ.బి చౌరస్తాలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బి. సి. సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, ఇన్చార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, వివిధ బిసి సంఘాల నాయకులతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించడమే కాకుండా సమాజంలో సమానత్వం, మహిళల అభివృద్ధి, కుల, మత, వర్ణ, వర్గ ప్రాంత విభేదాలు లేకుండా దేశ పౌరులుగా అందరూ సమానమైన అని తెలుపుతూ రాజ్యాంగ రచన చేశారని, విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆనాటి సమాజంలోని అసమానతలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి, సమాన అవకాశాల కోసం రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. మన దేశ రాజ్యాంగం వివిధ దేశాల రాజ్యాంగాల ప్రేరణతో రూపొందించబడిందని, తద్వారా నేడు దేశ పరిపాలన సులభతరమైందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు రాజ్యాంగం ప్రకారమే జరుగుతోందని, ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు, స్వేచ్ఛగా జీవించే హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించబడిందని తెలిపారు. డి సి పి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వ మానవతావాది అని, అందరి వాడని తెలిపారు. తాను ఎదుర్కొన్న కష్టాలు మరెవ్వరూ అనుభవించకూడదనే సంకల్పంతో సమానత్వానికి పునాది వేశారని తెలిపారు. మహిళలకు అవకాశాలు కల్పించడం, కార్మికులకు 8 గంటల పని విధానం అమలు, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం వంటి కీలక సంస్కరణలకు కృషి చేశారని అన్నారు. అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బీర్పూర్ శ్రీనివాస్ రచించి, మామిళ్ళ లచ్చన్న ఆలపించిన గీతాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రతిబింబిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నాటకాలు అందరినీ అలరించాయి. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకాలు అందజేశారు .అంతకుముందు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద మంచిర్యాల పట్టణంలోని ఐ. బి. చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, బి.సి. సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళల రిజర్వేషన్ల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్. -జిల్లా జడ్జి శివ కుమార్.

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 14 :**
మహిళల రిజర్వేషన్ల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి భారత రత్న డా బి ఆర్ అంబేద్కర్ అని కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివ కుమార్ కొనియాడారు. మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు గడ్డం లక్ష్మణ్, చంద్రపాటి కిరణ్ కుమార్ ల ఆధ్వర్యం లో డా బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివ కుమార్ హాజరై మాట్లాడుతూ, అంబేద్కర్ ఎంతో గొప్ప మేధావి, ఉన్నత చదువుకై ఒక్క డిగ్రీ కోసం అమెరికా వెళ్లగా, అనేక డిగ్రీ లు సాధించారని, వివిధ దేశాల్లో వాళ్ళ రాజ్యాంగాలను అధ్యయనము చేసి మన రాజ్యాంగాన్ని రచించారు. చిన్న రాష్ట్ర ల ఏర్పాటు కోసం ఆర్టికల్ 3 లో




పొందపరిచారు. మహిళల రిజర్వేషన్ల కోసం , అంటారని తనం నిర్మూలించడం లో అంబేద్కర్ ఎంతో కృషి చేసారన్నారు. పలువురు సీనియర్ న్యాయవాదులు అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అసోసియేషన్ ఆధ్వర్యం లో ఉదయం 7 గంటలకు న్యాయ వాదులు జిల్లా కోర్టు నుండి డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కాలినడక డప్పు చప్పుళ్ళతో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయ వాదులు, మహిళ న్యాయ వాదులు, న్యాయవాదుల గుమాస్తాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఢిల్లీ లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, టీపీసీసీ ఆదివాసి చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 14 (మీడియా టుడే)**

ఢిల్లీ లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ టీపీసీసీ ఆదివాసి చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ సేవలు, భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చేసిన కృషి, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం గురించి ఈ సందర్భంగా ప్రసంగించారు. సమాజంలో సమానత్వం, న్యాయం, హక్కుల సాధన కోసం అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శశాంక్ గోయల్ ఐఏఎస్, అద్విత్ సింగ్ ఐఏఎస్, పాలకీడు మాజీ జడ్పీటీసీ మోతీలాల్, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మారూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎస్సై రామన్ గౌడ్, సర్పంచ్ జయమ్మ

**మీడియా టుడే న్యూస్**
**చిన్నంబావి ఏప్రిల్ 14**



చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎస్సై రామన్ గౌడ్, గ్రామ సర్పంచ్ జయమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం కోసం ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలని సూచించారు. అలాగే గ్రామ సర్పంచ్ జయమ్మ మాట్లాడుతూ.బడుగు బలహీన వర్గాల కోసం కుల నిర్మూలన రూపుమాపడానికి అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.వారి ఆశయసాధన కోసం మనమందరం నిరంతరం పాటు పాడుదాంఅన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పురేందర్, మాజీ సర్పంచ్ కల్వకోల్ ఉసేన్నయ్య, రామకృష్ణ, పోలీస్ సిబ్బంది, స్థానిక దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**మిర్యాలగూడ ఏప్రిల్ 14 (మీడియా టుడే):**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సర్వ శిక్ష అభియాన్ జిల్లా ఫైనాన్స్ మేనేజర్ మాలోత్ బాలాజీ నాయక్, మండల విద్యాధికారులు దీరవత్ ధర్మానాయక్, వెంకన్న నాయక్, లక్ష్మణ్ నాయక్ లు తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. పేద ప్రజల అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన అంబేద్కర్ ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా అన్ని వర్గాల సంక్షేమాన్ని రాజ్యాంగంలో పొందుపరిచిన మహానేత అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలు నాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, భాషా నాయక్, సేవియా నాయక్, వెంకట్రామ్ నాయక్, తావూరియా నాయక్, సీనియర్ జర్నలిస్టులు ఖాజామీదుద్దీన్, ఎండి అస్లాం, చేగొండి మురళి యాదవ్ నాగయ్య, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ లోఘనంగా డాక్టర్ బాబాసాహెబ్అంబేద్కరు జయంతి



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 14**

కల్వ కుర్తి మండలం వెంకటాపూర్ గ్రామంలో సర్పంచ్ సుగుణమ్మ,ఉపసర్పంచ్ నంబు ఇస్తారి,వార్డు మెంబర్స్,గ్రామ పెద్దలు సంతోష్,శంకర్,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో భారతరత్నడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్135 వ జయంతి కార్యక్రమంఘనంగా నిర్వహించడంజరిగింది ,అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి బహుజనులకు పండుగ రోజు అని అన్నారు. భారతదేశంలో మనుధర్మ వ్యవస్థకు వ్యతిరేకంగా, అంటరానితనం నిర్మూలనకోసం,మహిళావిద్య,ఓటుహక్కుకోసంపోరాటంచేసిభారతరాజ్యాంగంలోదళిత బహుజనఅగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు హక్కులు కల్పించి,స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం మానవతా విలువల కోసం పోరాటం చేసిన గొప్ప మేధావి అని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.మహాత్మ జ్యోతిరావు పూలే బుద్ధుడు ఆశయం సిద్ధాంతం కోసం కలలుగన్నతీసుకెళ్తామని తెలపడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుగుణమ్మ,గ్రామ ఉప సర్పంచ్ ఇస్తారి,గ్రామ కార్యదర్శి,వార్డు మెంబెర్స్,గ్రామ కాంగ్రెస్ నాయకులు సంతోష్,శంకర్,రాజు, పోతుగంటి బలరాం బంగారయ్య ,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుని కుటుంబానికి అండగా ఉంటాం

**ప్రభుత్వం తరపున వచ్చే పథకాలు అందేలా చూస్తాం**

**టియూడబ్ల్యూజే ఐజెయూ తరపున శేఖర్ కుటుంబ సభ్యులకు**

**రూ.41 వేలు ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 14 :** ఇటీవల గుండెపోటుతో మరణించిన సీనియర్ పాత్రికేయులు సంబోజి శేఖర్ కుటుంబానికి అండగా ఉంటామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియూ డబ్ల్యూజే ఐజేయూ) జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా అధ్యక్షులు, యూనియన్ నాయకులతో కలిసి చొప్పదండి పట్టణంలోని శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి యూనియన్ తరపున రూ.10వేలు, జిల్లా పాత్రికేయుల నుండి సేకరించిన రూ.31వేలు మొత్తం రూ.41వేలను ఆర్థిక సహాయం గా అందజేశారు. ఈ సందర్భంగా టియూ డబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పత్రిక రంగానికి ఎనలేని సేవలు అందించారని , ఆయన గుండెపోటుతో మరణించడం పత్రికా రంగానికి తీరని లోటని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శేఖర్ టియూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా కార్యవర్గ సభ్యునిగా సంఘానికి ఎనలేని సేవ చేశాడని అన్నారు. సంఘం మంచి పాత్రికేయుని కోల్పోవడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబం కడు పేదరికంలో ఉంది అని అన్నారు. పరిస్థితులు చాలా దీన స్థితిలో ఉన్నాయని ఆవేదన చెందారు. శేఖర్ కుటుంబానికి తెలంగాణ మీడియా అకాడమీ ద్వారా 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అదేవిధంగా నెలకు 3 వేల చొప్పున 5 సంవత్సరాలు అందేవిధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టియూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, జిల్లా కోశాధికారి గాజుల వెంకటేష్, ఉపాధ్యాక్షులు గాండ్ల సంపత్, పాత్రికేయులు బొడిగె



వెంకటేష్, కందులు స్కైలాబ్ తదితరలు పాల్గొన్నారు.

**గుండెపోటు తో మరణించిన తుమోజు మధుకర్ కుటుంబాన్ని పరామర్శించి యూనియన్ తరుపున 10 వేలు అందజేసిన యూనియన్ జిల్లా నాయకులు**

కరీంనగర్ పట్టణం లో ఫ్రీలన్స్ జర్నలిస్ట్ గా పనిచేస్తూన్న తుమోజు మధుకర్ అకస్మాత్తుగా గుండెపోటు తో ఇటీవల కరీంనగర్ లో మరణించారు. ఈ రోజు టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్ కొయ్యడ చంద్రశేఖర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్ కోశాధికారి గాజుల వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్ లు వారి కుటుంబ సభ్యులను కలసి యూనియన్ పక్షాన 10 వేల రూపాయలు అందజేసిశారు. తెలంగాణ మీడియా అకాడమీ తరుపున 1 లక్ష ఆర్థిక సహాయాన్ని అదేవిధంగా ప్రతి నెల 3 వేల పెన్షన్ 5 సంవత్సరాలు అందించేలా కృషి చేస్తామన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలి

**మహనీయుల ఆలోచన విధానంతో ముందుకు వెళ్తున్నాము**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో**

**రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**

**8 మందికి కులాంతర వివాహాల ప్రోత్సాహక బాండ్ల అందజేత**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 14**

అంబేద్కర్ ఆశయ సాధన ప్రతి ఒక్కరూ పాటు పడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలిలో రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. రవాణా శాఖ రూపొందించిన పోస్టర్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ అతిథులు ఆవిష్కరించారు. కులాంతర వివాహం చేసుకున్న 8 మంది జంటలకు రూ. 2 లక్షల 50 వేల ప్రోత్సాహక బాండ్లను అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహనీయుల ఆలోచన విధానంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ దేశానికి స్వాతంత్ర్యశీ వచ్చాక భారత దేశానికి గొప్ప రాజ్యాంగానికి అందించారని గుర్తు చేశారు. వివిధ కులాల, మతాల ప్రాంతాల సమూహాల ఆలోచన కు అనుగుణంగా రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారని, గురుకులాల డైట్, కాస్మొటిక్ ఛార్జీలను పెంచారని తెలిపారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందజేయాలని ఒకే రకమైన మెనూ తీసుకొచ్చారని వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా శాఖ తన వద్ద పెట్టుకొని విద్య విధానంలో సమూల మార్పులు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గనికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు వచ్చి వారి సమస్యలు తమ, అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని విప్ పేర్కొన్నారు. సొంతింటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నామని తెలిపారు. నేతన్నలకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. సుమారు రూ. 1000 కోట్లతో రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇచ్చిన సూచనలు సలహాలు పాటిస్తున్నామని చెప్పారు. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సభలో మాట్లాడిన వారి మాటలు పరిగణలోకి తీసుకొని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.రాజకీయాలకు అతీతంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా నిర్మాణం చేసుకుందామని చెప్పారు. వేములవాడలో 26 లక్షలతో అంబేద్కర్ చౌరస్తా ను ఆధునీకరించడం జరిగిందని గుర్తు చేశారు.

**అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాల రచన**

బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ నిర్మాణాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాలు వారి దేశాల రాజ్యాంగాన్ని రచించాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కొనియాడారు. గత నెలలో ఐడీఓసీ లో జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి వేడుకల సన్నాహక సమావేశం నిర్వహించామని, అన్ని శాఖల జిల్లా అధికారులు జయంతి వేడుకలకు హాజరయ్యారని తెలిపారు. అంబేద్కర్ విశ్వ నాయకుడని పేర్కొన్నారు. ఆయన అందరి వారు అని తెలిపారు. రోగాలు, యుద్ధాలు ఇతర కారణాలతో ఎక్కువ మరణాలు నమోదు కావడం లేదని, దేశంలో గత ఏడాది 4,80,000 ప్రమాదాలు జరిగాయని, దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే వీటిని దూరం చేయవచ్చని తెలిపారు. ఎస్సీ, ఇతర రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ, హాస్టళ్ల పర్యవేక్షణకు మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి.. ఏర్పాట్లు పరిశీలిస్తున్నారని వివరించారు. ఎస్సీ హాస్టల్లోని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఇటీవల నిర్వహించామని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ రకాల వాహనాలు అందుబాటులో ఉన్నాయని పూర్తి వివరాలకు ఈడీ ఎస్సీ కార్పొరేషన్ అధికారుల్ని సంప్రదించాలని సూచించారు. జయంతి వేడుకల సందర్భంగా పలువురు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

**పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తాం..**

అందరికీ పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. బీ ఆర్ అంబేద్కర్ ఆశయం మేరకు పిల్లలకు మంచి విద్యను అందించాలని, ఐక్యత ఇతర అంశాలను బోధించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అరైవ్ అలైవ్ లో భాగంగా జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అలాగే జిల్లాలో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. వాకథన్ కార్యక్రమం.. డ్రైవర్లకు కంటి పరీక్షలు ఇతర కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. ఈ వారంలో పోలీస్ శాఖ తరపున వివిధ కార్యక్రమాలు చేస్తామని వివరించారు. గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనారులు హెల్మెట్, కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని ఒకవేళ నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాజు, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్రచారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాప్టిస్ట్ చర్చిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**కోదాడ, ఏప్రిల్ 14 (మీడియా టుడే)–:**

కోదాడ పట్టణంలో బాప్టిస్ట్ చర్చి ఆవరణలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా పట్టణ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు యేసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని, రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆయన ఆశయాలను నెరవేర్చే వారుగా ఉండాలని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ మాజీ క్రిస్టియన్ కోఆప్షన్ శ్రీమతి వంటపాక జానకి ఏసయ్య గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు బ్రదర్ జగ్గు నాయక్, నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బ్రదర్ రామారావు, సెక్రటరీ కొర్నేలీ, టౌన్ అధ్యక్షులు సైమన్, వర్కింగ్ ప్రెసిడెంట్



ప్రభుదాస్, పౌలు చారి,అనంతగిరి ప్రెసిడెంట్ రాజేష్, యూత్ ప్రెసిడెంట్ సురేష్, శామ్యూల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్14(మీడియా టుడే):** భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్యం నుండి కులవ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని, అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని,విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగాన్ని తన ఆద్వర్యంలో రచించి దిశానిర్దేశం చేశారని అన్నారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సీఐలు ప్రతాప్, వెంకటేశ్వర్లు, ఇంద్రశేనారెడ్డి,కరుణాకర్,ఆర్ఐలు సుధాకర్,రవి నరసింహారావు,లాల్ బాబు,కృష్ణారావు ఎస్సైలు జి.ప్రవీణ్,జె.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# 135వ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**మహబూబ్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి:**
బస్ స్టాండ్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి మాట్లాడుతూ "భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయులు. ఆయన చూపిన మార్గంలో నడవడం మనందరి బాధ్యత. పీడిత, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివి. యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలి" అని



తెలిపారు.డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలో విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఐఏఎస్ ఖుష్బూ గుప్తా,జిల్లా ఎస్పీ డి. జనకి,తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదులా కొత్వాల్, మేయర్ గుముల మమత, డిప్యూటీ మేయర్ ఎంఎస్ఆర్ సురేందర్ రెడ్డి, ముడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ఎస్సి, ఎస్టి, బీసీ కుల సంఘాల పెద్దలు, నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, డీసీసీ కమిటీ నాయకులు,మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేసహకారంతో కల్వకుర్తిమున్సిపాలిటీఅభివృద్ధి

**-22వ వార్డులో సీసీ రోడ్ పనులు ప్రారంభం**

**- మున్సిపల్ చైర్పర్సన్ బృంగిరత్నమాల ఆనంద్ కుమార్**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 14**
కల్వకుర్తిమున్సిపాలిటీ లోని 22వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైనా సీసీ రోడ్ పనులను మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ,,కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డిసహకారంతో మున్సిపాలిటీలోని అన్ని వార్డులలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి లు,వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్,కౌన్సిలర్ లు కొల్లోజు రాజేష్ కుమార్ ,ఎజాస్, గణేష్, హన్మనాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు గోరటి శ్రీనివాసులు, చిన్న, మహిళా సంఘశీ నాయకురాలు రేహనా, నాయకులు బంగారి, సంతు యాదవ్, శివ, శేఖర్, శివ,పడకంటి వెంకటేష్,దున్న సురేష్, నవీన్, శివ, బన్నీ తదితరులు ఉన్నారు.

# ఐటీడీఏ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**భద్రాచలం,ఏప్రిల్ 14 (మీడియా టుడే ):**
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపశిల్పిగా, న్యాయవేత్తగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కర్తగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. దళితులు, మహిళలు, కార్మికులు, కర్షకులు వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని పేర్కొన్నారు.అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చేసిన కృషి అపారమని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు హక్కులు, అవకాశాలు కల్పించేందుకు అంబేద్కర్ చూపిన మార్గం ఎప్పటికీ మారదని అన్నారు.భారత రాజ్యాంగాన్ని కఠోర శ్రమతో రూపొందించి దేశానికి మార్గదర్శకత్వం చూపిన మహనీయుడని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ విద్యను సాధించి అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. చదువే మనిషికి మూడో నేత్రమని, అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దమారూర్‌లో అంబేద్కర్135వ జయంతి వేడుకలు

## సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య ఘన నివాళులు

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, ఏప్రిల్ 14**
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చిన్నంబావి మండలంలోని పెద్ద మారూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతాపాగ జయమ్మ లక్ష్మయ్య పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య మాట్లాడుతూ... అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సంస్కర్తగా, న్యాయవేత్తగా విశిష్ట స్థానాన్ని సంపాదించారని పేర్కొన్నారు. 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని "మౌ" ప్రాంతంలో జన్మించిన అంబేద్కర్ జీవితాంతం కుల వివక్ష, అస్పృశ్యత నిర్మూలన కోసం పోరాడారని గుర్తుచేశారు.ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలనే ఆశయంతో ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీతో పాటు ఇతర వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలమైన "సమానత్వం -- ఐక్యత"ను ముందుకు తీసుకెళ్తూ దళితులు, గిరిజనులు మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు.అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడం ప్రతి భారతీయుడి బాధ్యత అని సర్పంచ్ జయమ్మ పిలుపునిచ్చారు. అలాగే మూలే రామకృష్ణ మాట్లాడుతూ.భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ కొందరు వాడు కాదని, దేశంలో ప్రతి ఒక్కరికి ఆరాధ్యుడు అని అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరణలో పెట్టాలని, సమానత్వ సమాజ నిర్మాణం



కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపిటిసి చంద్రయ్య మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన హక్కులు, స్వేచ్ఛలను సద్వినియోగం చేసుకుంటూ ప్రజలు అభివృద్ధి దిశగా పయనించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రామన్ గౌడు, వార్డు సభ్యులు మూగి లావణ్య, లక్ష్మి, కే భాగ్యలక్ష్మి, అరుణ, శారద, అన్నలదాసి పురేందర్, పసుల పురేందర్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు హనుమంతరావు, మాజీ సర్పంచ్ కల్వకోల్ ఉసేన్నయ్య, మాజీ ఎంపిటిసి కే చంద్రయ్య, కే నరసింహ, గడ్డం మద్దిలేటి, మూలే రామకృష్ణ, ప్రజా జ్యోతి రిపోర్టర్ ఎస్ శ్రీనివాసులు, కే శివకృష్ణ, బి ఈశ్వరయ్య, దాసరి వెంకటస్వామి, గడ్డం నరసింహ, ఎస్ చిరంజీవి, కే స్వాములయ్య, కే శివయ్య, మూగి కురుమయ్య, బత్తుల వెంకటరాముడు, కే గోపాల్, నవీన్ కుమార్, అంగన్‌వాడి టీచర్లు బి గోవిందమ్మ, కే గోవిందమ్మ, ఎల్ అరుణ, గడ్డం గంగరాజు, గడ్డం శివ, కే కాసిం, తుంకుంట చిన్న మల్లయ్య, గడ్డం నరహరి, పి కురుమయ్య, రవికుమార్, మొలకలపల్లి కుర్మయ్య, బి శ్రీనివాసులు, డి సురేష్, ఎం మహేష్,కే. ఎల్లయ్య గ్రామపంచాయతీ సిబ్బంది, వాటర్‌మ్యాన్ ఎల్లయ్య, రామకృష్ణ, రాజేశ్వరి, పద్మ, శ్రీనివాసులు, బక్కన్నతో పాటు పలువురు కార్యకర్తలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# అరైవ్-అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై రామన్ గౌడు

**రోడ్డు భద్రత మనందరి భాద్యత**

**ప్రజలకు భద్రత నియమాలు అవసరం**



**మీడియా టుడే చిన్నంబావి, ఏప్రిల్ 14**
రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో 'అరైవ్-అలైవ్' కార్యక్రమాలను నిర్వహించినట్లు ఎస్ఐ రామన్ గౌడ్ తెలిపారు. ప్రజలు ఇంటి నుంచి ఎలా బయలుదేరుతారో, అదే విధంగా సురక్షితంగా తిరిగి ఇంటికి చేరుకోవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన వివరించారు.ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎస్ఐ రామన్ గౌడ్ ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మండల వ్యాప్తంగా 'అరైవ్-అలైవ్' కార్యక్రమాలు కొనసాగనున్నట్లు తెలిపారు .ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా నమోదవుతున్నాయని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు మరియు రోడ్డు పక్కన నడిచే వారు ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అవగాహన లోపమే ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. గ్రామాల్లో ప్రమాదాలకు కారణమవుతున్న గుంతలను తాత్కాలికంగా పూడ్చాలని, మూలమలుపుల వద్ద పెరిగిన చెట్లు, పొదలను తొలగించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతపాగ జయమ్మ, ఎస్ఐ రామన్ గౌడ్, పోలీసు సిబ్బంది, కానిస్టేబుళ్లు స్వామి, రాంబాబు, పార్వతి, సాయి, గ్రామ నాయకులు, యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సాక్షిగా రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ.

**రోడ్డు భద్రతా ప్రతిజ్ఞలో పాల్గొన్న**

**జిల్లా కలెక్టర్ అంకిత్,ఎస్పీ రోహిత్ రాజు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్14(మీడియా టుడే):**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా Arrive Alive-2026 కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. బాధ్యతగా వాహనాలు నడపాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని, ట్రాఫిక్ నిబంధనలు ఎప్పుడూ పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, విద్యాచందన, మున్సిపల్ కమిషనర్ సుజాత, మేయర్ మూడ్ గణేష్, ఆర్డీఓ మధు, ఇతర అధికారులు, పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

# కండక్టర్ పుట్టినరోజు సందర్భంగా మొక్క అందజేత.

**మణుగూరు ,ఏప్రిల్14(మీడియా టుడే):**



వనజీవి రామయ్య ఆశయ సాధనలో భాగంగా మణుగూరు డిపో కండక్టర్ రమాదేవి పుట్టినరోజు సందర్భంగా మొక్కను అందజేశారు. సంస్థ అధ్యక్షుడు ఇండ్ల లక్ష్మణ్ చేతుల మీదుగా మారేడు మొక్కను అందించారు.ఈ సందర్భంగా సంస్థ స్థాపకుడు చెరుకుపల్లి ఉపేందర్ రావు మాట్లాడుతూ ప్రతి పుట్టినరోజును మొక్కలు నాటే కార్యక్రమంగా మార్చుకోవాలని సూచించారు. భావితరాల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు రమాదేవికి శుభాకాంక్షలు తెలిపారు. రమాదేవి మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జె ఆర్ చారి ,రాణి,కంట్రోలర్ బాబు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న దేవని రమేష్ మాదిగ

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 14**



చిన్నంబావి:వనపర్తి, ఏప్రిల్ 14: భారత రత్న, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేతుల మీదుగా సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న దళిత ఉద్యమ కారుడు, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగను "దళిత రత్న" అవార్డుతో సత్కరించారు.ఈ వేడుకలో భాగంగా రమేష్ మాదిగకు మెమెంటో, శాలువా అందజేసి ఘనంగా సన్మానించారు. దళితుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయన సేవలను అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రశంసించారు.కార్యక్రమంలో పలువురు అధికారులు, స్థానిక నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

మీడియా టుడే

బుధవారం, ఏప్రిల్ 15, 2026

## అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి**



నారాయణఖేడ్, ఏప్రిల్ 14:
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ మండల పరిధిలోని జి. హుక్రాన గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సంజీవరెడ్డి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించి, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మార్గం చూపిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. “శిక్షించు -- సంఘటించు -- పోరాడు” అనే అంబేద్కర్ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని, దళితులు మరియు వెనుకబడిన వర్గాలు ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో గౌరవప్రదమైన స్థానాలు సాధించాలని పిలుపునిచ్చారు. వివక్షలేని సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇక నారాయణఖేడ్ పట్టణంలో కూడా అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నాగేష్ షెట్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గంలోని పల్లెలు, తాండాలు, గిరిజన వాడల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, బిరాదర్ దత్తు సర్పంచ్, అంజి రెడ్డి (గ్రాూజూ మాజీ వైస్ చైర్మన్), హుక్రాన సర్పంచ్ బసి రెడ్డి, ఉపసర్పంచ్ రాజు రెడ్డి, వార్డు సభ్యులు, సంగ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, దళిత సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 14**

నేటి నుండి (14 వ తేదీ ) నుంచి అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఐడీఓసీలో జిల్లా కలెక్టర్, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని స్కూల్స్, హాస్పిటల్స్, అపార్ట్మెంట్స్, గ్యాస్ గోడౌన్స్, పెట్రోల్ బంక్స్, సినిమా హాళ్లు, పరిశ్రమలకు వెళ్లి అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ, అగ్ని ప్రమాదాలు తగ్గించడం ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. అగ్నిమాపక పరికరాల వినియోగం, మంటలు ఆర్పడం, భవనాల నుంచి ఎలా బయటికి రావడం, పొగ నిండిన గదుల్లో నుంచి బయట పడడంపై తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఓ నరేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు అంబేద్కర్

## టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి



మీడియా టుడే ఖమ్మం ఆర్సీ

ఖమ్మం : భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి అర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ రావు పేర్కొన్నారు కూసుమంచి మండలం జిజ్జులరావుపేట గ్రామంలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా పేరుపొందిన అంబేద్కర్ అందరికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. అక్కడకు హాజరైన వారందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన కమిటీ సభ్యులను యువజన నాయకుడు కొరిపల్లి శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ దాట్ల సతీష్ లను అభినందించారు. టీఎన్జీవో కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి జెడ్ జయపాల్ మాట్లాడుతూ విగ్రహం ఏర్పాటుతోపాటు సంరక్షించాల్సిన బాధ్యతను కమిటీ సభ్యులు గ్రామస్తులు తీసుకోవాలని సూచించారు. నామమాత్రపు విగ్రహావిష్కరణలు కాకుండా అంబేద్కర్ ఆశయాలు సాధన కోసం కృషి చేయాలని కోరారు. అస్పృశ్యత నుండి అత్యున్నత స్థాయికి చేరిన అంబేద్కర్ అందరికీ మార్గదర్శకుడని పేర్కొంటూ, ఆశయాలు సాధన కోసం ప్రతి ఒక్కరూ చదువు, సమీకరణ, పోరాటం లక్షణాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగానే కమిటీ సభ్యులను అభినందించారు. అసోసియేట్ అధ్యక్షులు కె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 135 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్య. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బిట్టా ప్రవీణ్ కుమార్ అన్న, నగర కోశాధికారి కొప్పుల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా బిఆర్.అంబేద్కర్ జయంతి



మీడియా టుడే ఖమ్మం ఆర్సీ

ఖమ్మం : తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా టిడిపి నేతలు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సంఘ సంస్కర్త, అణగారిన వర్గాల ఆశాజ్యోతి. ‘బాబాసాహెబ్’గా ప్రసిద్ధి చెంది అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, స్వాతంత్ర్య భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు. సామాజిక న్యాయం, ఓటు హక్కు, విద్య, అనేక మానవ హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని దేశానికి వారు చేసిన సేవలను మరువలేనివని కొనియాడారు, ఈ కార్యక్రమంలో కొండబాల కర్ణాకర్, కేతినేని హరీష్, వనమా వాసు, మల్లెంపాటి అప్పారావు, వాసిరెడ్డి భాస్కరరావు, నాగార్జున శ్రీనివాస్, చుండూరు రాజ రాజేశ్వరి, మందడపు సుధాకర్, రాయల కోటేశ్వరరావు, పాలడుగు కృష్ణ ప్రసాద్, గడిపుడి వెంకటేశ్వర్లు, బోయిన వెంకన్న, నామా ఉపేందర్, కర్నాటి అశ్వినీ కుమార్, బోడేపూడి రవి, వాడపల్లి బిక్షపతి, పెమ్మసాని హరీష్, దివాకర్, పరిటాల నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గిర్ జాతి ఆవు ఆవు దూడకి అరుదైన శస్త్ర చికిత్స

**- మధ్యాహ్నం నాలుగు గంటల నుండి రాత్రి పదిగంటల వరకు కొనసాగిన ఆపరేషన్**

**- వృత్తి పట్ల అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య అంకిత భావం అభినందనీయం**

**- ?డా. బి. శ్రీనివాసరావు, జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి**



**కోదాడ, ఏప్రిల్ 14 (మీడియా టుడే)-:**
కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలను సందర్శించిన సందర్భంగా,హాలియా నుండి వైద్యం కోసం ప్రాంతీయ పశువైద్యశాల కు వచ్చిన గిర్ జాతి ఆవు దూడకు నిర్వహిస్తున్న,విరిగిన తొంటి ఎముక శస్త్ర చికిత్సను తిలకించిన జిల్లా పశువైద్యాధికారి డా బి. శ్రీనివాసరావు , వృత్తిపట్ల అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య సేవలను అభినందించారు. సాధారణంగా ఇలాంటి క్లిష్టమైన కేసులు వచ్చినప్పుడు, శస్త్ర చికిత్స చేయడం ఇక్కడ కాదని రెఫరల్ ఆసుపత్రులైన హైదరాబాద్, గన్నవరం లేదా ఖమ్మం తీసుకు వెళ్ళమని వదిలేస్తారని, కానీ అసిస్టెంట్ డైరెక్టర్ డా . పి పెంటయ్య మాత్రం , తొంటి విరిగి లోపల కండరాలు పగిలి, రక్తం పేరుకుపోయి లేవలేని దూడకి, కనీసం ఎక్స్ రే సదుపాయం లేకున్నా కావలసిన పనిముట్లు సేకరించుకుని కార్యాలయ సమయం నాలుగు గంటలు దాటినా రాత్రి పది గంటల వరకు సమయం వెచ్చించి తన పరిధి కాకపోయినా సుదూరం నుండి వచ్చిన ఆవు దూడకి శస్త్ర చికిత్స చేయడం అతనికి వృత్తి పట్ల ఉన్న అంకిత భావానికి నిదర్శనం అన్నారు. వివరాల్లోకి వెళ్తే నల్గొండ జిల్లా హాలియా పట్టణానికి చెందిన ఆవుల యజమాని హైదరాబాద్ నుండి గిర్ ఆవు ను దూడతో సహా రవాణా చేస్తుండగా చౌటుప్పల్ ప్రాంతం లో అకస్మాత్తుగా ఆటోలో నుండి దూడ రోడ్డుమీదకు దూకింది. నడుస్తున్న వాహనం నుండి దూకడం తో తొంటి బొక్క విరిగి దూడలేవడం లేదు. హాలియాకి వచ్చాక వైద్యం కోసం ప్రయత్నించగా అక్కడి పశువైద్యుల సూచనల మేరకు నిన్న కోదాడ తీసుకు వచ్చారు. దూడను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్థోపెడిక్ సర్జరీ చేయడానికి సిద్ధమయ్యారు. కానీ పట్టణం నుండే కాక వివిధ మండలాల నుండి వచ్చిన కేసుల తాకిడి, నడిగూడెం మండలం సుదూరం నుండి వచ్చిన ఒక వృద్ధ యజమాని కుక్కకి గర్భాశయం తొలగింపు శస్త్రచికిత్స అయ్యేసరికి నాలుగు గంటలయ్యింది. లేగ దూడకి మధ్యాహ్నం నాలుగు గంటలకు తొంటి ఎముక ఆపరేషన్ మొదలుపెట్టి విరిగిన ఎముకను అతికించడానికి నాలుగు రాడ్లు వేసి రాత్రి పదిగంటలకు విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. శస్త్ర చికిత్స సందర్భంగా వచ్చిన జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ తో పాటు సిబ్బంది సేవలను అభినందించారు శస్త్ర చికిత్సలో కోదాడ మండల పశువైద్యాధికారి డా భూక్యా మధు, కాపుగల్లు పశు వైద్యాధికారి డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది చంద్రకళ తో పాటు గూడెపు ఉదయ్ సోదరులు సహకారంగా పాల్గొన్నారు

## ప్రజలకు సేవే లక్ష్యం చలివేంద్రాల ప్రారంభం



**ఖమ్మం ఏప్రిల్ 14 (మీడియా టుడే)**
ఖమ్మం నగరంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కల్పించే ఉద్దేశంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న చలివేంద్రాల కార్యక్రమం ఈ సంవత్సరం కూడా ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్ల సంయుక్త సహకారంతో ఖమ్మం నగరంలోని 45వ డివిజన్ పరిధిలో పాత బస్ స్టేషన్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 45వ డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిటీ మెడికల్స్ అధినేత శ్రీనివాస్ పాల్గొన్నారు అలాగే పార్ట్ ఆఫ్ లివింగ్ ఖమ్మం వాలంటీర్స్ తరఫున కొట్టేరు వెంకట్ రెడ్డి, నారాయణరావు, చైతన్య, కిషోర్, శ్రీ హరి (హరి స్వీట్స్ అధినేత), గోపాల్, మమత పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్లు నిరంతరం చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. నిర్వాహకులు మాట్లాడుతూ తీవ్ర వేడి సమయంలో ప్రజలకు చల్లని తాగునీరు, మజ్జిగ వంటి పానీయాలు అందించడం ద్వారా ఉపశమనం కల్పించడం మా ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడం మా ముఖ్య సంకల్పం అని నిర్వాహకులు స్పష్టం చేశారు.

## బీసీ బంధువుగ నాగా సీతారాములుకు మరో ప్రతిష్టాత్మక అవార్డు

**బహుజన మేధావుల చేతుల మీదుగా బీపి మండల్ అవార్డు ప్రధానం**




**కొత్తగూడెం :ఏప్రిల్ 14 (మీడియా టుడే)**
బీసీ బంధావుడు గోకులకృష్ణ ట్రస్ట్ చైర్మన్ గా ఎందరో బీసీ బిడ్డలకు అండగా నిలిచిన భద్రాద్రి జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతా రాములుకు ప్రతిష్ఠాత్మక బీపి మండల్ అవార్డు, బహుజన అభివృద్ధి దిశగా ఆయన అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. బహుజనుల రాజ్యాధికార సాధన సమితి మరియు ఉద్య ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో బడుగుల నాగార్జున యాదవ్, మేకల లలితా యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగా సీతారాములుకు ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందించారు. బీసీల పితామహుడిగా గుర్తింపు పొందిన బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జ్ఞాపకార్థంగా బీసీ వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేస్తున్న నాగా సీతారాములుకు ఈ అవార్డు అందచేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సామాజిక సేవ బహుజనుల అభ్యున్నతి యువతలో చైతన్యం కల్పించడం వంటి విభిన్న రంగాల్లో నాగా సీతారాములు గత కొన్ని సంవత్సరాలుగా విశేష కృషి చేస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించడం గర్వకారణమని స్థానిక ప్రజలు, సామాజిక, రాజకీయ విశ్లేషకులు అభినందనలు తెలియజేస్తున్నారు.

# కల్వకుర్తిలోఘనంగాఅంబేద్కర్ జయంతి వేడుకలు

**-ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కల్వకుర్తి పట్టణం మహబూబ్నగర్ చౌరస్తాలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రధానచౌరస్తాలోఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే,నాయకులు,ప్రజాప్రతినిధులు, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి షాద్‌నగర్ 22వ వార్డు మాట్లాడుతూ..అంబేద్కర్ ఏ ఒక్క కులానికో,వర్గానికో చెందినవ్యక్తి కాదని,దేశంలోని అణగారిన వర్గాలఆశాజ్యోతి అని కొనియాడారు. రాజ్యాంగంద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలకు సమాన హక్కులు కల్పించిన మహనీయుడు ఆయనేనని అన్నారు.అంబేద్కర్.సామాన్య పౌరుడికి ఓటు హక్కు కల్పించడం ద్వారానే నేడు వెనుకబడిన వర్గాల వారు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,కల్వకుర్తి మండల అధ్యక్షుడు బేక్కెర బాల్రెడ్డి,కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,జీడిపల్లి సర్పంచ్ ఆంజనేయులు,కౌన్సిలర్లుఏజసు,సంతు యాదవ్, కోడెల గణేష్, కల్వకుర్తిమైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షాకీర్,మాజీ కౌన్సిలర్ గోరేటి శీను,భూపతిరెడ్డి,జాంగిర్,ఉస్మాన్,రావులచెన్నకేశవులు,ఆరిఫ్, దున్న సురేష్,పడకంటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- అంబేద్కర్ చౌరస్తాలో విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు**

**మాల మహానాడు అధ్యక్షుడు వేల్పుల నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు**

**మణుగూరు పట్టణంలో భారీ ర్యాలీ**



**మణుగూరు,ఏప్రిల్ 14 (మీడియా టుడే):**

భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా మంగళవారం మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు అధ్యక్షుడు వేల్పుల నరేష్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత డిఎస్పి రవీంద్ర రెడ్డి, సింగరేణి జిఎం దుర్గం రామ్ చందర్, వివిధ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిజె సౌండ్స్ నడుమ ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు, ముస్లిం మైనార్టీ సోదరులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు నృత్యాలు చేసుకుంటూ అంబేద్కర్ చౌరస్తా నుండి పూల మార్కెట్ ఏరియా, సురక్ష బస్టాండ్, సినిమా హాల్ సెంటర్ మీదగా అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీంద్ర రెడ్డి, జిఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో వెలుగును నింపిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆలోచనలు కేవలం ఒక కులానికో , వర్గానికో కాదని కుల మతాలకతీతంగా ఆయన ఆలోచించి అన్ని వర్గాలకు న్యాయం చేశారని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే బడుగు బలహీన వర్గాలకు సైతం ఎన్నో హక్కులు కల్పించారని అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆ మహనీయుడు చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.

**రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి: డీఎస్పీ రవీంద్ర రెడ్డి.**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని డీఎస్పీ రవీంద్ర రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులకు, పట్టణ ప్రజలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

# గిరిజన బిడ్డలకు 16వ డివిజన్లో పౌర సన్మానం

**శాలువాతో సత్కరిస్తున్న 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ వెంకటేశ్వర్లు**



**కొత్తగూడెం : ఏప్రిల్ 14 (మీడియ టుడే)**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టు సాధించిన చిట్టి రామవరం కి చెందిన గిరిజన బిడ్డలు భూక్య ప్రజ్ఞ బాయ్, ఝాన్సీ బాయ్ లు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినందుకు గాను అంబేద్కర్ సాక్షిగా 16వ డివిజన్ కార్పొరేటర్ మునగడప పద్మ శాలవాలతో పౌర సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని చిట్టి రామవరం ప్రాంతానికి చెందిన మాజీ కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ అంగన్వాడి టీచర్ దేవి ల కూతుర్లు మొన్న ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో భూక్య ప్రజ్ఞ కి ఎంపీసీలో 1000 మార్కులకు గాను 984 మార్కులు, అలాగే రెండవ కూతురు భూక్య ఝాన్సీ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 853 మార్కులతో ఇద్దరు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం రామవారానికి గర్వకారణం అని వారు అభినందించారు. డివిజన్ ప్రజలు శాలువాతో ఘనంగా సత్కరించి, స్వీట్ పంపిణీ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన ఆశయాలలో భాగంగా ఒక గిరిజన బిడ్డలు రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకులు సాధించడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. ఈ పౌర సన్మానంలో నాయకులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ గిరిజన నాయకులు భూక్య శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్స్ సరోజ, డీ నీలవేణి ,షహనాజ్ బేగం, తోగరు నరేంద్ర కుమార్, బయాన ఈశ్వరయ్య ,హాజరయ్య, దుర్గయ్య ,దిలీప్, నరేష్, గోపి ,రామ్ రాకేష్ ,వాసం బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళులు

**మనం అనుభవించే రాజ్యాంగ ఫలాలు అంబేద్కర్ త్యాగాల తోనే**

**సామాజిక ఉద్యమకారుడు బాబాసాహెబ్ అంబేద్కర్**

**కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి**

**కోదాడ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**



**కోదాడ, ఏప్రిల్ 14 (మీడియా టుడే)–:**

అంబేద్కర్ ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులు అని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి అన్నారు. మంగళవారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుతం మనం అనుభవించే రాజ్యాంగ ఫలాలు అంబేద్కర్ త్యాగం తోనే అని అంబేద్కర్ దేశానికి చేసిన సేవను స్మరించారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని అంబేద్కర్ త్యాగాలను కొనియాడారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కమిషనర్ రమాదేవి, పలు వార్డుల కౌన్సిలర్లు, కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది ఉన్నారు.

# బిజెపి మండల కార్యవర్గాన్ని ప్రకటించిన జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 14**

మంగళవారం రోజున భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం సూచన మేరకు రాష్ట్ర నాయకత్వం మార్గదర్శనంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కోసం పార్టీ సిద్ధాంతం కోసం కష్టపడి పని చేయాలని అన్నారు. నూతన కార్యవర్గము నూతన ఉత్సాహంతో, అందరూ కలిసికట్టుగా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూమళ్ల అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు అడిచెర్ల రాజు జిల్లా నాయకులు పాల్గొన్నారు

# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**బిఆర్ అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు**

**స్త్రీలకు సమాన హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్**

**సర్పంచి బల్లూరి స్నేహ దుర్గయ్య**



**కోదాడ, ఏప్రిల్ 14 (మీడియా టుడే)–**

స్త్రీలకు సమాన హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడు భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సర్పంచి బల్లూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సర్పంచి బల్లూరి స్నేహ దుర్గయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతరత్న బిఆర్ అంబేద్కర్ జీవితం ఆయన నడిచిన విధానం ఆయన సాధించిన విజయాలు అందరికీ ఆదర్శమైనవని భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటూ రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేసి ఈ దేశ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పులిహోర పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచి ఎస్ కోటేశ్వరరావు, ఈ శ్రీనివాస రావు, వార్డు మెంబర్లు బండి చిన్నకోటయ్య, పిడమర్తి సూర్యనారాయణ, మదూరి కృష్ణారావు, కుర్రి వెంకన్న, ఎస్ స్రవంతి, పిడమర్తి కరుణ ఉపేందర్, జె నాగ ప్రసాద్, వి గురవయ్య, కాసాని శ్రీను, పోశం శ్రీను, వరహాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గోపి రెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రసాద్, జైపాలు, రోశయ్య, వెంకట్రావు, నాగస్వరూప్, రాము, రాంబాబు, కాంతారావు, సామేలు, రామకృష్ణ, తిరుపమ్మ, నర్సిరెడ్డి, హరి ప్రసాద్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల భాషా నైపుణ్యం, సాధికారతపై విలువైన సూచనలు

**:గ్రామీణ నేపథ్యం నుండి గ్లోబల్ సక్సెస్ వరకు.**

**ఇంజనీరింగ్ విద్యార్థులకు డాక్టర్ పసుపులేటి వెంకట్ దిశానిర్దేశం.**



**కోదాడ, ఏప్రిల్ 14 (మీడియా టుడే)–:**

సామాన్య ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుండి ప్రయాణాన్ని ప్రారంభించి, ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డీ (పీహెచ్డీ) సాధించిన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ పసుపులేటి వెంకట్, విద్యార్థుల కోసం ఒక స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని విడుదల చేశారు. పసుపులేటి యాదగిరి,యాదమ్మ దంపతుల కుమారుడైన డాక్టర్ వెంకట్ తన కఠోర శ్రమతో పేదరికాన్ని జయించి ఉన్నత శిఖరాలను అధిరోహించారు. కఠోర దీక్ష ఉంటే పేదరికం ఏనాటికీ లక్ష్య సాధనకు అడ్డంకి కాదు అని తన జీవితం ద్వారా నిరూపించి నేటి యువతకు ఆయన ఆదర్శంగా నిలిచారు.భాషా సాధికారత -- విజయానికి మూలం (లాంగ్వేజ్ ఎంపవర్మెంట్ ): ఆధునిక ఇంజనీర్లకు ఆంగ్ల భాషా ప్రాముఖ్యత మరియు భాషా సాధికారత (లాంగ్వేజ్ ఎంపవర్మెంట్ ) గురించి ఆయన పలు కీలక సూచనలు చేశారు.నైపుణ్యాభివృద్ధి (స్కిల్ ఎన్హాన్స్మెంట్ ): ఆంగ్ల భాష నేటి ప్రపంచంలో ఒక ఆపరేటింగ్ సిస్టమ్ లాంటిది. సాంకేతిక నైపుణ్యాలు (టెక్నికల్ స్కిల్స్) ఎంత ఉన్నా, వాటిని ప్రపంచానికి చాటి చెప్పడానికి ఆంగ్లంలో ప్రావీణ్యం తప్పనిసరి. ఇది విద్యార్థుల విశ్లేషణా సామర్థ్యాన్ని మరియు ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తుంది.ఎల్ఎస్ఆర్ డబ్ల్యు సూత్రం: భాషా ప్రావీణ్యం అనేది వినడం (లిస్తెనింగ్ ), మాట్లాడటం (స్పీకింగ్ ), చదవడం (రీడింగ్ ), రాయడం (రైటింగ్ ) ఈ నాలుగు ప్రక్రియల నిరంతర సాధన ద్వారానే సాధ్యమవుతుంది.ఉచ్చారణ (ప్రొనుంసియేషన్ ): అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే స్పష్టమైన ఉచ్చారణ ఎంతో ముఖ్యం. ఇది వృత్తిపరమైన గౌరవాన్ని, గుర్తింపును తెచ్చిపెడుతుంది.ఇంటర్వ్యూలలో విజయం : క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో, ఇంటర్వ్యూలలో విజయం సాధించడంలో ఆంగ్ల భాషా ప్రావీణ్యం కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కేవలం ఒక భాష మాత్రమే కాదు, విద్యార్థుల ఆత్మవిశ్వాసానికి ప్రతిరూపం.లక్ష్య సాధన, వ్యక్తిత్వ వికాసం: విద్యా సామర్థ్యంతో పాటు వ్యక్తిత్వ వికాసం (పర్సనాలిటీ డెవలప్మెంట్ ), సరైన లక్ష్య సాధన (గోల్ సెట్టింగ్ ) ఉండాలని ఆయన కోరారు. “కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, ఎల్లప్పుడూ మీ ఉపాధ్యాయులతో, పెద్దలతో, బంధువులతో సంభాషిస్తూ ఉండాలి. వారి అనుభవం, సలహాలు మీ ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయి అని డాక్టర్ వెంకట్ సూచించారు .?నైపుణ్యాభివృద్ధికి సిఫార్సు చేయబడిన వనరులు (రికామెండెడ్ రిసోర్సస్ )?ఇంటర్వ్యూలలో విజయం సాధించడానికి, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం (పర్సనాలిటీ డెవలప్మెంట్ ) కోసం విద్యార్థులు ఈ క్రింది వనరులను ఉపయోగించుకోవాలి:1. వార్తా ఛానళ్లు (వినడం మరియు ఉచ్చారణ కోసం)బీబీసీ వరల్డ్ న్యూస్: తటస్థ ఉచ్చారణ (న్యూట్రల్ అచ్చెంత్ ) అలవాటు చేసుకోవడానికి, అంతర్జాతీయ పదజాలాన్ని నేర్చుకోవడానికి ఇది అద్భుతమైన మార్గం.ఏఐ జాజీరా ఇంగ్లీష్ : వైవిధ్యమైన దృక్పథాలను అర్థం చేసుకోవడానికి, స్పష్టమైన, నిదానమైన వార్తా కథనాల కోసం ఇది చాలా ఉపయోగకరం.డబల్యు ఐఓఎన్ (వరల్డ్ ఈజ్ వన్ న్యూస్): ఇది భారతదేశం నుండి నడిచే అంతర్జాతీయ ఛానల్. భారతీయ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే ఉచ్చారణతో అంతర్జాతీయ విషయాలను ఇది అందిస్తుంది.2. వెబ్‌సైట్లు (గ్రామర్ మరియు కమ్యూనికేషన్ కోసం)బ్రిటిష్ కౌన్సిల్ -- లెర్న్ ఇంగ్లీష్ (బ్రిటిష్ కౌన్సిల్ లెర్న్ ఇంగ్లీష్ ): ఇందులో పెద్దల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత వీడియోలు, క్విజ్‌లు, ఆటలు అందుబాటులో ఉన్నాయి.బీబీసీ లెర్నింగ్ ఇంగ్లీష్: ఇందులో ఉండే “6 మినిట్ ఇంగ్లీష్” (6 మినిట్ ఇంగ్లీష్ ) సిరీస్ సమయం తక్కువగా ఉండే ఇంజనీరింగ్ విద్యార్థులకు చాలా బాగుంటుంది.గ్రామర్లీ బ్లాగ్ (గ్రామమర్లీ బ్లాగ్ ): రాయడంలో (రైటింగ్ స్కిల్స్ ) చేసే సాధారణ తప్పులను సరిదిద్దుకోవడానికి, భాషను మెరుగుపరుచు కోవడానికి ఇది ఒక గొప్ప వేదిక.టెడ్ టాక్స్ (౨జుణ టాక్స్): సంక్లిష్టమైన ఇంజనీరింగ్ ఆలోచనలను ఆత్మవిశ్వాసంతో ఎలా ప్రదర్శించాలో నేర్చుకోవడానికి ఇక్కడ సాంకేతిక పరమైన ప్రసంగాలను చూడవచ్చు.3. మేగజైన్లు ఒ జర్నల్స్ (చదవడం మరియు పదజాలం కోసం)రీడర్స్ డైజెస్ట్ (రీడర్స్ డైజెస్ట్ ): సరళమైన, ఆకట్టుకునే కథనాల ద్వారా కొత్త పదాలను (ఒకేబులరీ ) నేర్చుకోవడానికి ఇది ప్రసిద్ధి చెందింది.ది ఎకనామిస్ట్ (ది ఎకనామిస్ట్ ): వృత్తిపరమైన ఆంగ్ల భాషను (ప్రొఫెషనల్ ఇంగ్లీష్ ) మరియు అంతర్జాతీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలనుకునే విద్యార్థులకు ఇది ఎంతో అనువైనది.నేషనల్ జియోగ్రాఫిక్ (నేషనల్ జియోగ్రాఫిక్ ): సైన్స్, పర్యావరణానికి సంబంధించిన సాంకేతిక పదజాలాన్ని మెరుగుపరుచు కోవడానికి ఇది చాలా ఉపయోగపడుతుంది.ముగింపు సందేశం:ఆంగ్లం అనేది అవకాశాల ప్రపంచానికి ఒక తాళంచెవి. భాషా సాధికారత ద్వారా మారుమూల గ్రామం నుండి వచ్చిన విద్యార్థి కూడా ప్రపంచంలో ఎవరితోనైనా సమానంగా నిలబడగలడు అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మీ నేపథ్యం మీ గమ్యాన్ని నిర్ణయించదు మీ పట్టుదలే మీ గమ్యాన్ని నిర్ణయిస్తుంది: డాక్టర్ పసుపులేటి వెంకట్.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103